ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 49

విజయవాడ, ఆగస్టు 19, 1975 మంగళవారం

6 పేజీలు
25 పైసలు

ఉచితం!

మోక్షము - మరణము - జీవము, కామము. ఆశీర్వాదము. కలహము-సమాధానములను గూర్చి దేవుని ప్రేమనుగురించి తెలిపే క్రీసు ప్రవచనాలు కలవు అందమైన ఉచితంగా లభించే పుస్తకాలు మీరు కావాలనుకుంటే, మీ చిరునామా తెలుపుతూ వేడి ఒక పోస్టు కార్డు వ్రాయండి. పోస్టు ఖర్చులు కూడ మేమే భరించి మీకు ఉచితంగా పుస్తకాలనంపుతాము. మా అడ్రసు :

ఫార్ కార్నర్స్,
పోస్టుబాక్స్ : 315, విజయవాడ-2.
FAR CORNERS

ఫోన్ : 90

M/s చిర్లంచెర్ల చెంచయ్య

శ్రీ కృష్ణా ట్రేడర్స్, మార్కాపురం.

అదికలాదాలకు "మహాలక్ష్మి" హైబ్రిడ్ ప్రత్తివిత్తనములు వాడండి.
వరలక్ష్మి రు. 102;
కేజీ ధరలు : హెచ్-5. రు. 135; హెచ్-4. రు. 65
సి. బి. యస్-156. రు. 360; యమ్. సి. యు-5. (డిలింటెడ్) రు. 6.

నేడే సంప్రదించండి.

భారతదేశంతో ఒప్పందాల పాటింపుకు బంగ్లాదేశ్ ప్రభుత్వం సంసిద్ధత

అధికారికంగా ఢిల్లీకి తెలియజేసినట్లు వార్త

న్యూఢిల్లీ, ఆగస్టు 18—

ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్యగల ద్వైపాక్షిక ఒప్పందాలను, బాధ్యతలను పూర్తిగా పాటించడానికి బంగ్లాదేశ్ కొత్త ప్రభుత్వం తన సంసిద్ధతను తెలియజేసింది.

భారత ప్రభుత్వానికి అధికారికంగా అందిన సందేశంలో ఈ సంసిద్ధతను వ్యక్తంచేయడం జరిగింది.

ఢాకాలోని ఇండియా హైకమిషన్ ద్వారా వచ్చిన సందేశంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈ విషయం తెలియచేసినట్టు అధికార ప్రతినిధి ఒకరు నేడు పేర్కొన్నారు.

అంతర్జాతీయ ద్వైపాక్షిక ఒప్పందాలన్నింటిని బంగ్లాదేశ్ పాటించగలదని ఈ సందేశంలో బంగ్లాదేశ్ ప్రభుత్వం స్పష్టంచేసింది.

బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషనర్ శ్రీ సమర్‌సేన్ నేటి ఉదయం ఢాకాలో జెరిపోస్ సందర్శించి లభించగానే అవ్వటి భారత డిప్యూటీ హైకమిషనర్ శ్రీ ఎ.కె. సేన్‌తో మాట్లాడినప్పుడు శ్రీ సేన్ బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈ మేరకు సందేశాన్ని అందజేసినట్టు తెలియచేశారు.

చవాన్ విదేశ పర్యటన వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు18—అలీనరాజ్యాల విదేశాంగమంత్రుల సమావేశంలోపాల్గొనే నిమిత్తం నే డిక్కడనుంచి బయలుదేరి వెళ్ళవలసిన విదేశాంగ మంత్రి శ్రీచవాన్ తన ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు.

శ్రీ చవాన్ ప్రయాణం తేదీని తరువాత నిర్ణయించడం జరుగుతుంది.

రాష్ట్రపతి ఢిల్లీలోనే వుండవలసిన ఆవశ్యకత

మద్రాసు, ఆగస్టు 18— ఈనెల20వ తేదీన జరుగనున్న తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు స్టాలిన్ వివాహానికి హాజరుకావాలనని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ శ్రీ కరుణానిధికి తెలియజేశారు.

శ్రీ కరుణానిధికి ఒక లేఖ వ్రాస్తూ అనూహ్యమైన పరిణామాలదృష్ట్యా "ఢిల్లీలో నేను వుండక తప్పదు" అని రాష్ట్రపతి స్పష్టంచేశారు.

రాష్ట్రపతి ఏడిసి నేడు శ్రీ కరుణానిధికి ఆ లేఖను అందజేశారు.

ఢిల్లీలో జనతా ఫోరమ్‌కు ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, ఆగస్టు 19 — జాతీయవాదం, విస్వార్థసేవా భావాలను పెంపొందించే లక్ష్యంతో ఏర్పడిన "జనతా ఫోరం"కు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టరు కరణ్ సింగ్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

తమ సంస్థ పార్టీరహిత, స్వల్పంద సేవాసంస్థగావుంటుందని, జాతీయవాదం, ప్రజాస్వామ్యం, సోషలిజం, సెక్యులరిజంలలో విశ్వాసంవున్న భారతపౌరులందరినీ సత్యబద్ధంగా చేరవచ్చని ఫోరం అధ్యక్షురాలు శ్రీమతి పమిలా బెహన్ చెప్పారు.

బొంబాయిలో బాలుని మరణం

బొంబాయి, ఆగస్టు18 — ఉత్తర బొంబాయిలో తన దుకాణం ఎదుట నిద్రిస్తున్న 12 సంవత్సరాల బాలుడొకడు ఆకస్మాత్తుగా మేల్కొన్నాడు. అప్పటికే అతని దుస్తులకు నిప్పంటుకున్నది. అస్పత్రికి తీసుకువెళ్ళగా అక్కడ నిన్న రాత్రి అతను మరణించాడు.



ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో ఢిల్లీలోని ఎర్రకోటనుంచి సందేశమిస్తున్న ప్రధాని ఇందిరాగాంధి

ముజీబ్ హత్యపట్ల సింహళ ప్రధాని సిరిమావో విభ్రమం

కొలంబో, ఆగస్టు 18— షేక్ ముజిబుర్ రహమాన్ హత్య వార్త తనకు విభ్రమాన్ని కలించిందని సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే పేర్కొన్నారు.

'సిలోన్ ఆబ్జర్వర్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీమతి బండారునాయకె ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాజకీయ హత్యలకు తాను పూర్తిగా వ్యతిరేకినని, విశేషించి దేశానికి సహాయపడవలసిన నాయకులను హత్యచేయడం పరిణత గర్హనీయమనిఅమె అన్నారు. అటువంటి చర్యలు మానవత్వం విలువపట్ల మన విశ్వాసాలకే విరుద్ధం అని ఆమె పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌లోని భారత పౌరులు సురక్షితం

కలకత్తా, ఆగస్టు 18— బంగ్లాదేశ్‌లోని భారత పౌరులు సురక్షితంగాఉన్నట్టు తెలుస్తున్నది. భారత విదేశాంగ ప్రతినిధి ఒకరు నేడు ఢాకాలోని భారత హైకమిషన్ ఉద్యోగులతో జరిపిన సంభాషణలో ఈ విషయం వెల్లడైనది.

15వ తేదీ సంఘటనల ఫలితంగా భారతపౌరు లెవరికి ఏ విధంగాను హాని కలుగలేదని విశదమైనది.

యుగోస్లావ్ పత్రికల విమర్శ

బెల్‌గ్రేడ్, ఆగస్టు18— బంగ్లాదేశ్‌లో ఇటీవల సంభవించిన పరిణామాలపట్ల దిగ్భ్రాంతిని వ్యక్తంచేశాయి. బంగ్లాదేశ్ పరిస్థితిని ఆందోళనతో గమనించుతున్నట్టు కూడా పేర్కొన్నాయి.

ముజిబుర్ రహమాన్ మరణంపై బెల్‌గ్రేడ్ నుంచి వచ్చిన పత్రిక బోర్బా ఇలా వ్రాసింది.

'ఒక ఆదర్శప్రభువు. మంచి భవిష్యత్తు కోసం జరిపే పోరాటంలో సహచరుడైన వ్యక్తి రాజకీయ కసాయితనానికి బలైపోయినాడన్న వార్త విని మా ప్రజలు దిగ్భ్రాంతి చెందారు. ఆ మహనీయునితో ద్వేషపడ. అంతర్జాతీయ సమస్యలపైమాకు తక్కువ అవగాహన కుదిరింది."

"బంగ్లాదేశ్ సంఘటనలతో ప్రపంచ చరిత్రలో రాజకీయ జీవితంలో భయంకరమైన అధ్యాయానికి నాంది అవుతున్నదన్న ఆందోళన పరిపైనదిగానే కన్పిస్తున్నది.

"అలీన విధానానికి, అలీన దేశాలు పోరాడుతున్న లక్ష్యానికి వ్యతిరేకంగా అభివృద్ధి నిరోధక దేశాలు కూటాలు బలపడుతున్నాయని బంగ్లాదేశ్ సంఘటనలు నిరూపిస్తున్నట్టు బోర్బా పత్రిక వ్రాసింది.

పార్లమ్ సంతాపం

ముజీబ్ చనిపోయినట్టు వచ్చిన వార్తలే నిజమైతే తాను చాలా విచారిస్తున్నట్టు సమితి ప్రధాన కార్యదర్శి వాల్డ్‌హీమ్ వ్యాఖ్యానించారు.

యుగోస్లావ్ విదేశాంగ మంత్రి సానుతాపం

సైనిక తిరుగుబాటులో బంగ్లా బంధు, ఆయన కుటుంబ సభ్యులు హత్యగావించబడడం యుగోస్లావియాలో ప్రగాఢమైన విచారం కలించిందని యుగోస్లావియా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి పేర్కొన్నారు.

టోక్యోనుంచి కేబిల్స్

టోక్యో, ఆగస్టు 18— పంపించే వారి దౌర్యతపై బంగ్లాదేశ్‌కు కేబిల్స్‌ను జపాన్‌కు చెందిన ఇంటర్నేషనల్ టెలిఫోన్ టెలిగ్రాఫ్ కార్పొరేషన్ నిలిపివేస్తున్నట్టు కంపెనీ ప్రకటించింది.

ప్రావ్దా వైఖరి

మాస్కో, ఆగస్టు 18— బంగ్లాదేశ్ పరిణామాలపై ప్రావ్దా ప్రత్యక్షమైన వ్యాఖ్య ఏమీ చేయలేదు.

బంగ్లాదేశ్ విమోచనోద్యమం ఎంత కష్టనష్టాలతో కూడినదో బంగ్లాదేశ్ సైనిక తిరుగుబాటు ప్రతిబింబిస్తున్నదని వ్రాసింది. తన పాఠకుల ఆందోళనలో పాలు పంచుకొన్నది.

బంగ్లాదేశ్ పరిణామాలపై పత్రిక తన అభిప్రాయాలను వ్యక్తం చేసిన తీరునుబట్టి సోవియెట్ ప్రభుత్వం అభిప్రాయం స్పష్టంగా తెలుస్తున్నది.

పగటివేళ కర్ఫ్యూ ఎత్తివేత

బంగ్లాదేశ్‌లో పగటిపూట కర్ఫ్యూను ఎత్తివేసినట్టు బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఢాకా రేడియో నేటి మధ్యాహ్నం వార్తా ప్రసారంలో ఈ విషయాన్ని వెల్లడించింది.

జపాన్ గుర్తింపు

బంగ్లాదేశ్‌లో ఏర్పడిన కొత్త ప్రభుత్వాన్ని గుర్తించినట్టు జపాన్ ప్రభుత్వం నేడు టోక్యోలో అధికారికంగాప్రకటించి ఈ నిర్ణయాన్ని ఢాకాకు తెలియజేయడం జరిగినట్టు పేర్కొన్నది.

బంగ్లా ప్రభుత్వానికి జోర్డాన్ గుర్తింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 18— బంగ్లాదేశ్ పీపుల్స్ రిపబ్లిక్‌ను జోర్డాన్ గుర్తించినట్టు రేడియో పాకిస్తాన్ నేడు ప్రకటించింది.

అమ్మాన్‌లో మంత్రివర్గం సమావేశం అనంతరం బంగ్లా ప్రభుత్వాన్ని గుర్తించడానికి నిర్ణయం వెలువడినట్టు పాక్ రేడియో పేర్కొంది.

భార్య ఎదుటే భర్త దారుణహత్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18— అనంతపురం జిల్లాలోని ఒక గ్రామంలో ఇటీవల పురాతన కాలంలో నిరంకుశ ప్రభువులుగాని, ఆటవికజాతులుగాని చేయునంతటి హీనకరమైన సంఘటన ఒకటి జరిగింది. గత ఆదివారం ఉదయం ఈ ఘోర దురంతం జరిగింది.

ఆగ్రామంపేరు పెనుబోలు. మృతుడర్యకు గురైన శ్రీ సుబ్బిరెడ్డి ఉదయానే ఇంటినుంచి బయటకువెడుతూ త్వరగానే తిరిగివస్తాను, వంటచెయ్యి అని భార్యతో చెప్పాడు.

ఇక ఇంటికి తిరిగిరాడని ఆమెకు ఏమి తెలుసు? త్వరగా భోజనం తయారుచేయాలన్న ఆదుర్దాతో వంట పనిలో మునిగిపోయింది.

ఇదిలావుండగా, ఆ ఇంటికి కొద్ది దూరంలో కేకలు, అరుపులు వినిపించడంతో, ఏమిటో చూడడానికని ఇంటిలో నుంచి గుమ్మంలోకి వచ్చింది. ఆ దృశ్యం చూచి విస్తాంతపోయింది. కొంతమంది ఉద్రేకంతో రాముల కట్టపై కూర్చున్న తన భర్తను క్రిందికి లాగుతుండడం చూచింది. ఆ గుంపు పద్నాలుగు మంది వరకూ వున్నారు. కర్రలతోపాటు పెద్ద మడ్డికత్తి కూడా వారి వద్ద కనిపించింది.

నే డిక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి క్రిందికి లాగిన సుబ్బిరెడ్డిని మడ్డికత్తితో పీపుపై కొట్టినట్టు తెలుస్తున్నది. నిస్సహాయురాలైన ఆమె ఉండబట్టలేక, భర్తను రక్షించుకోవడం కోసం అక్కడకు పరుగెత్తింది. జోక్యం కలిగించుకుని, భర్తను రక్షించుకోడానికి ప్రయత్నిస్తే తీవ్ర పరిణామాలు సంభవిస్తాయని ఆమెను వారు బెదిరించారు. భర్తను పట్టినగతే పరుగుతుందని హెచ్చరించారు. అయినా ఆగకుండా ముందుకు వెళ్ళిన ఆమెను ఉద్రేకంలోవున్న ఆ గుంపు వెనక్కువడదోశారు. అదేసమయంలో అక్కడకువచ్చిన చిత్రతిమ్మయ్యమాన వలా దృష్టితో, ఆ ఘాతుకానికి తలపడ వద్దని కోరారు. అయినా ఆయన ప్రయత్నం విఫలంకావడమే కాకుండా కర్ర చెబ్బలు తిని, క్రింద పడిపోయాడు.

అంతట ఆ గుంపు శ్రీ సుబ్బారెడ్డిని పట్టుకొనగా చెరుగు శ్రీరాములు అనే అతను మడ్డికత్తితో సుబ్బిరెడ్డి మెడ నరికివేసినట్టు ఆ పోలీసు నివేదికనుబట్టి తెలుస్తున్నది.

ఆ తెగిపోయిన తలను పట్టుకొని ఆ గుంపు రామస్వామి దేవాలయం వైపుకు వెళ్ళిపోయింది. పాతకక్షలు ఈ సంఘటనకు కారణంగా ఆ వివేదికలో పేర్కొన్నారు.

శ్రీ సుబ్బిరెడ్డి భార్య తేరుకుని గ్రామమునసిఫ్ కోసం కబురు పంపగా గ్రామాధికారి గ్రామంలో లేనట్టు తిరిగి కబురు వచ్చింది.

అయినప్పటికీ ధైర్యం చిక్కబట్టుకుని, సుమారు ఆరు కిలోమీటర్ల దూరంలోవున్న చెన్నె కొత్తపల్లి పోలీసుస్టేషన్‌కు వెళ్ళి ఈ విషయాన్ని ఫిర్యాదు చేసింది.

బంగ్లాదేశ్‌లో తిరిగి సిబ్బంది పనులకు హాజరు

సాధారణ పరిస్థితి నెలకొన్నట్టు ఢాకా రేడియో ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18 — బంగ్లాదేశ్‌లోని అన్ని ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ అధీనంలోని సంస్థలలో నేడు సాధారణ పని నిర్వహణ ప్రారంభమైనట్టు నేటి ఉదయం బంగ్లాదేశ్ రేడియో తెలియజేసింది.

అధ్యక్షుడు మొండాకర్ ముస్తాక్ అహ్మద్ విజ్ఞప్తి అనంతరం జీవితంలోని వివిధ రంగాలలో సాధారణ పరిస్థితి తిరిగి నెలకొన్నట్టు బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఢాకాలో చెప్పారని బంగ్లాదేశ్ రేడియో తెలిపింది. దేశమంతటా పూర్తి సాధారణ స్థితి వున్నట్టు ఆయన చెప్పారు.

దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి నిత్యావసర వస్తువుల రవాణా త్వరితం చేసినట్టు కూడా ఆయన తెలిపారు. చిట్టగాంగ్, కర్ణాఫులీలలో ఎగుమతి, దిగుమతి కార్యకలాపాలు మామూలుగా జరుగుతున్నాయన్నారు.

విదేశాలతో టెలికమ్యూనికేషన్ సంబంధాలు పునరుద్ధరించినట్టు కూడా ఆయన వెల్లడించారు.

ముస్తాక్ అహ్మద్ ఆదేశం

ప్రభుత్వ, ప్రభుత్వాధీన, స్వయం నిర్ణయాధికారాలుగల సంస్థల ఉద్యోగులు సకాలంలో ఆఫీసులకు హాజరు కావాలని బంగ్లాదేశ్ అధ్యక్షుడు అహ్మద్ ఆదేశించారు.

బంగ్లాదేశ్ రేడియో ద్వారా ఆయన ఈ ఉత్తర్వుచేస్తూ ఉద్యోగులందరూ విధులకు హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వ, ప్రయివేటు పరిశ్రమలు పనులు తిరిగి ప్రారంభించాలని కూడా ప్రభుత్వం నిన్న ఆదేశించింది. అన్ని పరిశ్రమలలో గరిష్ట ఉత్పత్తి సాధించాలని కూడా ఆదేశించింది.

పెక్కు పరిశ్రమలు పునః ప్రారంభమైనట్టు బంగ్లాదేశ్ రేడియో తెలిపింది.

కర్ఫ్యూ సడలింపు

గత శుక్రవారం దేశ వ్యాప్తంగా విధించిన కర్ఫ్యూను నిన్న సడలించారు. నిన్న ఉదయం అరు నుంచి సాయంత్రం ఆరు గంటల మధ్య కర్ఫ్యూ ఎత్తివేశారు.

అయితే రాత్రి పూట కర్ఫ్యూ కొనసాగుతుందని బంగ్లాదేశ్ రేడియో ప్రకటించింది. రేడియో బెంగాలీ భాషలో విజ్ఞప్తి చేస్తూ దేశ ప్రయోజనాల కోసం ఉన్నతమైన త్యాగాలు చేయడానికి సిద్ధంగా వుండాలని కోరింది.

దేశంలో విమానాల రాకపోకల పునరుద్ధరణ

దేశమంతటా రవాణా సర్వీసులను పునరుద్ధరించారు. ఢాకా, చిట్టగాంగ్, జెస్సోరీ, సిల్హెట్, ఈశ్వర్దీ, చటోగ్రాం పట్టణాలలో బంగ్లాదేశ్ విమాన సంస్థ విమానాల రాకపోకలు పునః ప్రారంభించింది.

ముందు నిర్ణయించిన కార్యక్రమం ప్రకారమే ఢాకా యూనివర్సిటీ పరీక్షలు జరుగుతాయని పరీక్షల కంట్రోలర్ నిన్న ప్రకటించారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాల రద్దు కొనసాగింపు

ఢాకాకు విమానాల సర్వీసులను ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ నిన్న కూడా రద్దుచేసింది. బంగ్లాదేశ్ విమాన సంస్థ కూడా కలకత్తాకు తన విమాన సర్వీసులను మూడవ రోజు కూడా రద్దు చేసింది.

పైలట్లందరూ విధులకు హాజరు కావాలని బంగ్లాదేశ్ రేడియో నిన్న విజ్ఞప్తి చేసింది.

గ్రామాలలో ప్రయివేట్ వడ్డీ వ్యాపారం నిర్మూలన

రూరల్ బ్యాంకుల ద్వారా సంకల్పించినట్టు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18— గ్రామాలలో ప్రయివేట్ వడ్డీ వ్యాపారం నిర్మూలనకు నూతనంగా నెలకొల్పుతున్న గ్రామీణ బ్యాంకులద్వారా ప్రభుత్వం చర్యలు తైకొంటున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు ప్రకటించారు.

గ్రామీణ బ్యాంకులను నెలకొల్పాలన్న ప్రతిపాదనపైచర్చలు జరపడానికి ముఖ్యమంత్రులు, రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ అరా అన్నారు.

గ్రామీణుల ఋణ బాధా విముక్తికి కొత్తగా సంస్థను నెలకొల్పడంతోపాటు దేశంలో గ్రామాల స్వరూప స్వభావాలలో పరివర్తన తేవడానికి కృషి చేయాలని కూడా శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

భూసంస్కరణల కార్యక్రమాన్ని త్వరగా అమలు పర్చాలని, కపటాల గరిష్ట పరిమితిని కట్టుదిట్టంగా అమలు పర్చాలని, మిగులు భూములను అవసరమైనవారికి పంచిపెట్టాలని, కౌలుదారులకు యాజమాన్య హక్కులను ఇవ్వాలని కూడా ఆర్థిక మంత్రి రాష్ట్రప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి, ముఖ్యమంత్రులు, రాష్ట్రాల ఆర్థిక మంత్రులే కాక కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్, పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయి, రెవిన్యూ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ప్రణబ్‌కుమార్ ముఖర్జీ, ఉప మంత్రి సుశీలా రోహటగి హాజరైనారు.

ఇండియా, బంగ్లాలమధ్య తిరిగి టెలిఫోన్ సౌకర్యం

కలకత్తా, ఆగస్టు 18—నాలుగురోజుల తర్వాత ఢాకా—కలకత్తాల మధ్య నేటి ఉదయం టెలిఫోన్ సంబంధాలను పునరుద్ధరించారు.

ఆ రెండు నగరాల మధ్యగల ఆరు టెలిఫోన్ లైన్లలో ఒకటి నేటి ఉదయం 8-15 గంటలకు పనిచేయడం ప్రారంభించినట్టు తంతి, తపాల శాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

లైన్ పునరుద్ధరించిన వెంటనే ఢాకా నుంచి ఇక్కడి బంగ్లాదేశ్ హైకమిషనుకు కొన్ని టెలిఫోను కాల్స్ వచ్చాయి.

అవి వ్యక్తుల నుంచి వచ్చినవని, ఎట్టి సందేశం రాలేదని హైకమిషన్ ప్రతినిధి ఒకరు అన్నారు.

ఢాకా నుంచి కలకత్తాకు దౌత్య సంబంధమైన టెలిఫోన్ కాల్స్‌ను మాత్రమే బంగ్లాదేశ్ ప్రభుత్వం అనుమతిస్తున్నట్టు భారత టెలిఫోన్స్ శాఖ అధికారులు చెప్పారు.

సైన్యానికి ఉత్తర్వు

సాయుధదళాలకు చెందిన వివిధ యూనిట్లు తమ తమ కేంద్రాలలో వుండవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

రిజెర్వయిన సైనికులు తిరిగి సాయుధదళాలలో చేరవలసిందిగాకూడా ప్రభుత్వం కోరింది.

ధాన్యం కొనుగోలుకై సహకార సంస్థలకు ఋణ సహాయం

షెడ్యూల్డు బ్యాంకులను కోరడానికి నిర్ణయించినట్టు ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 18—ధాన్యాన్ని నరాసరి రైతులనుంచి పెద్దఎత్తున సహకార సంస్థలు కొనుగోలు చేసేందుకు వీలుగా ఆర్థిక సహాయంచేయాలని రాష్ట్రప్రభుత్వం షెడ్యూల్డ్ బ్యాంకులను విజ్ఞప్తి చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటించారు.

మిల్లర్స్ లెవీనుంచి సహకార సంస్థలను మినహాయించాలని ప్రభుత్వం ఇదివరకే నిశ్చయించిందని. ఈ సంస్థలకు ఆర్థికవనరులు అవసరమని ఆయన అన్నారు.

సహకారసంస్థలు బియ్యం మార్కెట్‌లోకి ప్రవేశించడంవల్ల వినియోగదారులకేగాక రైతులకుకూడా చాలావరకు లాభకరమని ముఖ్యమంత్రి అన్నారు.

రైతులవద్ద ధాన్యం స్టాకు పేరుకొనిపోయిందని ఆయన పేర్కొన్నారు.

బొంబాయి బీచ్‌లో రెండు శవాలు

బొంబాయి, ఆగస్టు 18—గత శనివారం ఉత్తర బొంబాయి, మలాడ్ చేరువలోని బీచ్‌లో సముద్రం అలలలో కొట్టుకుపోయిన 21సంవత్సరాల బాలుడు, 20 సంవత్సరాల బాలిక శవాలు నిన్న తీరానికి కొట్టుకు వచ్చాయి.

కేంద్ర అధికారిగా నటించిన వ్యక్తి అరెస్టు

అమరావతి, ఆగస్టు18—"కేంద్ర ఎక్సయిజ్ ఇన్‌స్పెక్టరు ఒకడు" మైనా ఇక్కడ ఒక చేతిగడియారాల దుకాణంలో ప్రవేశించి, అక్రమంగా రవాణాచేసిన చేతిగడియారాలేమైనా ఉన్నాయేమోనని ఆ దుకాణం అంతా క్షుణ్ణంగా సోదా చేశాడు.

అటువంటి గడియారాలేమీ ఆ దుకాణంలో దొరకలేదు. అంతటితో తృప్తిపడక "మీ యింటికి తీసుకు వెళ్ళి సోదా చేయాలి" అని దుకాణం యజమానిని దబాయించాడు.

అందుకు ఆ దుకాణం యజమాని వెంటనే అంగీకరించగా, వారిద్దరు బయలుదేరారు. దోవలో దుకాణం యజమానికి అనుమానం కలిగి గుర్తింపు కార్డు చూపించమని "ఇన్‌స్పెక్టరును" అడిగాడు. అందుకు ఆయనకు కోపం వచ్చి దగ్గరలోని పోలీసుస్టేషన్‌కు తనతో రమ్మన్నాడు.

ఒక రిక్షాలో వారిద్దరు పోలీసు స్టేషన్‌కు వెళుతూండగా దోవలో ఆ ఇన్‌స్పెక్టరు కిందికిదూకి పలాయనం ప్రారంభించాడు. కాని, దోవనపోయే వారి సహాయంతో అతన్ని దుకాణం యజమాని పట్టుకుని, పోలీసులకు ఒప్పజెప్పాడు.

చైనా భాష నేర్పే పుస్తకం

హిందీలో తర్జుమా

న్యూఢిల్లీ, ఆగస్టు 18—హిందీ తెలిసిన భారతీయులకు చైనా భాషను నేర్పడం కోసం మొట్టమొదటిసారిగా ఇక్కడ ఒక చైనా పాఠ్య పుస్తకాన్ని హిందీలోనికి తర్జుమా చేశారు.

"హిందీ—చీనీ ట్రైమర్"అనే ఈ పుస్తకాన్ని శ్రీ హరప్రసాద్‌రాయ్ తర్జుమా చేశారు. దీనిలో చైనా భాష వ్యాకరణానికి చెందిన 20 పాఠాలున్నాయి. ఈ పుస్తకం తర్జుమా నాగరిలిపి పరిషత్ ఆధ్వర్యంలో జరిగింది.

ప్రతి పాఠంలోను నాలుగు భాగాలుంటాయి. అవి— వర్ణన, ఉచ్చారణ, వ్యాకరణం, వాక్యం రూపొందించడం.

వ్యాకరణ భాగం, హిందీ తెలిసిన విద్యార్థి అవసరానికి తగ్గట్టుగా రచించడం జరిగింది.

విదేశీ భాషను నేర్పడానికి నాగరిలిపి ఉపయోగించడం ఇదే ప్రథమమని పరిషత్ పేర్కొంది.

రాష్ట్ర ఉద్యోగుల సిటీ అలవెన్స్ సవరణ

హైదరాబాద్, ఆగస్టు 18—ఈ సంవత్సరం జూలై నుంచి మొట్ట మొదటిసారిగా సిటీ కాంపెన్సేటరీ అలవెన్స్ తీసుకొనే రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు అలవెన్సును సవరించారు.

ఈ అలవెన్స్ ఇదివరకే తీసుకొనే నిబ్బందికి కొత్త అలవెన్స్ ఈ సంవత్సరం మే నెల నుంచి తమలు లోకి వస్తుంది.

నెలకు 250 రూపాయలలోపు వేతనం (పే) తీసుకొనే ఉద్యోగులకు వేతనంత్వం ఉత్తర్వులో పేర్కొన్నది. (పే)లో 6.5 శాతం సిసిఎగా ఇస్తారు. అయితే, కనీసం 12 రూపాయలు వుంటుంది.

250 రూపాయలకు పైబడి వేతనం తీసుకొనే వారికి కనీసం 16.20 రూపాయలుగా అదు శాతం ఇస్తారు. గరిష్ట మొత్తం 75 రూపాయలు వుంటుంది.

కరవుభత్యాన్ని వేతనంలో సంలీనం చేసిన స్కేల్స్‌ను అమలుజరిచిన ఫలితంగా ఈ సవరణ అవసరమైందని ప్రభుత్వ పరిషత్ పేర్కొంది.

భారత న్యాయ సహాయం, సలహామండలి

మంత్రి శ్రీ గోఖలే అధ్యక్షతన ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 18 — న్యాయ సహాయం, సలహాల భారత మండలి ఇక్కడ నిన్న ఏర్పడింది. దీనికి కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే అధ్యక్షుడు.

దీని పోషకులలో న్యాయమూర్తులు సర్వశ్రీ జస్టిస్ మహమ్మద్, వి. ఎస్. కృష్ణయ్యర్, భారత సొలిసిటర్ జనరల్ శ్రీ లాల్ నారాయణ్ సిన్హా తదితర ప్రముఖులున్నారు.

హాస్టల్‌లోవున్న విద్యార్థులలో రెండు వర్గాలమధ్య కొట్లాటలు జరిగిన కారణంగా వి. ఓ. సి. కాలేజీని నిరవధికంగా మూసివేసినట్టు టుటికోరిన్ వార్త.

1975 ఆగస్టు 19 మంగళవారం	1975 ఆగస్టు 20 బుధవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర శ్రావణము॥ త్రయోదశి: రా॥ 9-43 ఉ.పాడ్యమి: రా॥ 2-33 వ: ఉ॥ 7-12 మొ 8-56 కు మరల తె॥ 4-56 నుంచి	శ్రీ రాక్షస నామ సంవత్సర శ్రావణ శు॥ చతుర్దశి: రా॥ 11-21 శ్రావణం: రా॥ 2-50 వర్జ్యం: శే.ఉ॥ 6-41 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

నదీజలాల వివాదాలు

నదీనదాలకు మనకు లోటు లేదు. అందువల్ల, సేద్యపు నీటికికూడా మనకు కొదవ లేదు. పున్న లోటు—వాటి వినియోగంలోనే.

అందువల్లనే, అన్నివసరులున్నా, మనం ఇప్పటికీ ఆహారరంగంలో స్వయం సమృద్ధిని సాధించామని నిశ్చింతగా చెప్పలేము. సేద్యానికి లభ్యమయ్యే జలాలలో ఇప్పటికీ 60 శాతం సముద్రంపాలై పోతున్నాయి. అంటే వ్యవసాయానికి పనికివచ్చే నీటిలో సగంకూడా మనం వినియోగించుకోలేకపోతున్నామన్నమాట.

ఇందువల్ల, మన ఆహార సమస్య ఎప్పటికప్పుడు అపరిష్కృతంగా మిగిలిపోవడమేకాక, అడ్డుకట్టలు లేనిచోట నదీజలాలు విపరీతమైన వరదలకు కారణమై పండే పంటను నాశనం చేస్తున్నాయి.

వ్యవసాయానికి పనికివచ్చే జలాల వినియోగంలోనైనా రాష్ట్రప్రభుత్వాలమధ్య వివాదాలు. కృష్ణా, గోదావరి నదీజలాల వినియోగం విషయంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రాల మధ్య వివాదం, కావేరీ జలాల పంపిణీపై మద్రాసు, కర్ణాటకలమధ్య, సోనే నదీజలాల పంపిణీపై ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలమధ్య వివాదం—దాదాపు ప్రతి నదీజలాల పంపిణీపై రెండు రాష్ట్రాలమధ్యనో, మూడు రాష్ట్రాలమధ్యనో వివాదం తప్పడంలేదు.

ఈ వివాదాలవల్ల నాగార్జునసాగర్వంటి జాతీయ ప్రాధాన్యంగల ప్రాజెక్టులు దెబ్బతింటున్నాయి. ఈ విభేదాలవల్ల మరెన్నో ప్రాజెక్టులు ప్రారంభంకాక, ప్రారంభమైనవి పూర్తికాక, జాతీయ ప్రయోజనాలే దెబ్బతింటున్నాయి.

దేశంలో ఏర్పడిన ఆత్యయిక పరిస్థితిలో అభివృద్ధి కార్యక్రమాలను త్వరితం చేయడానికి కృషి సాగుతున్నది. ఏ కార్యక్రమాలు అమలులోనైనా అలసత్వం, జాప్యాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఈ కృషిలో భాగంగానే నదీజలాల వివాదాలను పరిష్కరించేందుకు కేంద్రం సెంట్రల్ వాటర్ కమిషన్‌ను పటిష్ఠం చేయడానికి వ్యవసాయ మంత్రి శ్రీజగ్‌జీవన్‌రామ్ సమర్థమైన చర్యలు తీసుకుంటున్నారు. ఆయా నదీజలాల వినియోగంపై వివాదంవున్న రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశాలను వెంటనే ఈ నెలలో ఏర్పాటుచేశారు. ఈ వివాదాలు పరిష్కారమైతే, అసంపూర్తిగావున్న 50 భారీ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికాగలదు. వీటివల్ల నాలుగు సంవత్సరాలలో 50 లక్షల హెక్టార్ల భూమికి నీటి సరఫరా జరుగుతుంది.

ప్రస్తుతం దేశంలో 75 భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం అసంపూర్తిగా వుండిపోయింది. వీటి నిర్మాణం పూర్తి అయినాతు, ఇవి పది కోట్ల 70 లక్షల హెక్టార్ల భూమికి నీటిని సరఫరా చేయగలవు.

అయినప్పటికీ, ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి రాష్ట్రాల మధ్య అసవసరమైన వివాదాలను అడ్డుగా నిలవ నివ్వడం అవివేకం కాదా ?

ప్రధానితో గుజరాత్ మాజీ గవర్నర్ చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు18— మాజీ గుజరాత్ గవర్నర్, కేంద్ర గాంధీ స్మారక నిధి చెయిర్మన్ శ్రీ శ్రీమన్నారాయణ్ నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని, దాదాపు 90 నిమిషాలపాటు ప్రస్తుత దేశ పరిస్థితి గురించి చర్చలు జరిపారు.

దుర్బలవర్గాల ముఖ్యమైన ప్రయోజనాలను కాపాడే నిమిత్తం దేశంలో అంచెలవారీగా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాలని తాను శ్రీమతి గాంధిని కోరినట్టు శ్రీ నారాయణ్ నేడిక్కడ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

బొంబాయి గిడ్డంగిలో విదేశీ వస్తువుల దొంగతనం

బొంబాయి, ఆగస్టు 18—హేబందర్ గిడ్డంగులలో 7.57 లక్షల రూపాయల విలువైన తోలిమిల్లుల విడిభాగాలు దొంగతనం జరిగినట్టు పోలీసులు తెలియజేశారు. ఈ విడిభాగాలు పోలెండ్ నుంచి దిగుమతి చేసుకున్నవి.

లక్ష్యశుద్ధిలేని విద్యాబోధన

పశ్చిమబెంగాల్ విద్యామంత్రి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 18—తరగతిలో పాఠాలు బోధించేప్పుడు లక్ష్యశుద్ధి లేకపోవడం, విద్యాబోధన విధానాలకు, ఆవరణకు మధ్య పెద్ద వ్యత్యాసం వుండడం భారతీయ విద్యా విధానంలోని రెండు పెద్ద లోపాలని పశ్చిమ బెంగాల్ విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ బెనర్జీ మొన్న ఇక్కడ అన్నారు.

విద్యాశాఖ ఎర్పాటు చేసిన కాలేజెస్ అప్ ఎడ్యుకేషన్- ప్రిన్సిపాల్స్ సదస్సు ప్రారంభ సభలో పశ్చిమబెంగాల్ విద్యామంత్రి పై విధంగా అన్నారు. వృత్తికి అంకితమయిన సమర్థులయిన ఉపాధ్యాయులను తయారు చేయడానికి వీలుగా ఉపాధ్యాయ శిక్షణను చక్కదిద్దవలసిన అవసరాన్ని ప్రారంభోపన్యాసంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మందరి వెంకట కృష్ణారావు వివరించారు. దేశం ప్రస్తుత సాంఘిక ఆర్థికావసరాలకు అనుగుణంగా బోధనాంశాలను పునర్వ్యవస్థీకరించడం అవసరం అనికూడా విద్యామంత్రి ఉద్బోధించారు.

విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. వి. రాజగోపాల్ ప్రసంగిస్తూ రాష్ట్రంలోని ఒకటి, రెండు ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో ప్రాథమికోపాధ్యాయుల శిక్షణను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ ఆలోచిస్తున్న దన్నారు.

నాల్గవ కేరళ అసెంబ్లీ 13వ సమావేశాన్ని ఆగస్టు పదవ తేదీనుంచి ప్రొరోగ్ చేసినట్టు తిరువేంద్రం వార్త.

పొట్టి వరి వంగడాల సాగు—సకాలంలో వరి కోతలు-సూచనలు

శ్రీ గోనా రామారావు

వరిపైరు పంటకు వచ్చిన తరువాత సకాలంలో కోత జరగనప్పుడు కంకులనుంచి గింజలు రాలిపోవడం, చేను వరిగి పడిపోవడం, ఎలుకలు, పక్షులు, క్రిమి కీటకాల నుంచి నష్టం సంభవిస్తుంది. గింజల నాణ్యత కూడా చెడుతుంది. కొన్ని రకాలలో తేమ ఎక్కువ వుండడంచేత, వర్షాలు కోతలకు ముందుపడినా, ఎక్కువ పంచు కురిసినా వెన్నుపై గింజలు కూడా మొలకెత్తుతాయి. సకాలంలో కోతలు జరిగి, మామూలుచేసే గింజ నాణ్యత చెడదు. మార్కెట్టులో సరియైన ధర లభిస్తుంది. ధాన్యం మరిపట్టేటప్పుడు గింజ విరిగి ఎక్కువ నూకలు కావు.

ఏరకం వరి అయినప్పటికీ, 50 శాతం పైరు పూతపూసిన (ఈనిన) 28 నుంచి 35 రోజులకు

పాడిపంటలు

కోతకు వస్తుంది. పైరు ఎండడం, లేక ఆకులు పసిమిరంగుమారిపోయి పాలిపోవడం గుర్తించి పంట కోతకు తయారై నదని నిర్ణయించడం అన్ని రకాలకు ఉచితంకాదు. పరిపక్వత కోతకు వచ్చే దశలో ప్రతిదినం మొక్కలను, కంకులను గమనించాలి. కంకులలో పైగింజలు గట్టిపడడం, దిగువభాగంలోవున్న గింజలుపాలుపోసుకొని గట్టిపడడం గమనించాలి. ఇట్టిస్థితిలో పైరులోనూటికి 80 గింజలు చొప్పరంగు (స్ట్రా కలదు)లో వుండాలి. హెచ్చు దిగుబడి రకాలు పంటకోతకు వచ్చే సమయంలో కూడా దేశవాళి రకాలవలె గోధుమ వర్ణానికి త్వరితంగా మారిపోవు. ఆకులు దంటు ఆకుపచ్చ రంగులో వుంటాయి. పైరు కాడ పసిమిలో వుండగా కోయాలి. పైరు బాగా ఎండిపోయి, రంగు చూసేవరకు పైరును కోయకుండా వుండడం పంచి పద్ధతి కాదు. పైరు కోసేటప్పుడు గింజలోని తేమ 18 నుంచి 25 శాతం మించి వుండరాదు.

గింజలోని తేమను 14 శాతం వరకు తగ్గించడానికి పనలు అరబెట్టిగాని, మామూలుచేసి, గింజలను ఆరబెట్టి నిలవచేయాలి. నిలవ చేసేటప్పుడు గింజలలో తేమ 16 శాతానికి మించి, ఎక్కువగా వుంటే గింజల రంగు మారిపోతుంది. పుడుగులు, శిలీంద్రాల్ల నష్టం సంభవిస్తుంది. పైరు కోసిన వెంటనే వెంటనే పనలు ఆరబెట్టుకుంటా, తుప్పగా చేస్తే కుప్పలో ఉష్ణోగ్రత హెచ్చి గింజలు మొలకెత్తుతాయి. మామూలు చేసిన ధాన్యంలో 14 శాతంకన్న తేమ ఎక్కువ వుండరాదు. అందుచేత ధాన్యాన్ని ఆరబోసి తేమ తగ్గించాలి. గింజలలో తేమ 14 శాతం వుంటే, మిల్లు పట్టినప్పుడు, బియ్యం దిగుబడి హెచ్చుతుంది. నూకల శాతం తగ్గుతుంది. గింజలలో 14 శాతంకన్న ఎక్కువ తేమ వున్నప్పుడు బియ్యం దిగుబడి, నాణ్యత తగ్గుతాయి.

అప్పుడప్పుడు వరిపైరుల కోత సమయంలో అక్టోబర్—నవంబర్‌లో వచ్చే వర్షాలకు తడిసి వంట నష్టపడే ప్రమాదం వున్నది. అట్టి పరిస్థితులలో ఈ దిగువ సూచించిన సూత్రాలను పాటించడం మంచిది.

1. తడిసిన వర్షపు కుప్పగాపోసి అయిదు శాతం ఉప్పునీరు చల్లి కొద్ది రోజులు అలా వుంచాలి. ఎండవచ్చిన వెంటనే ధాన్యాన్ని పలుచగా ఆరబోయాలి. ధాన్యంలోని తేమను ఉప్పు పీల్చుకొని త్వరగా ఆరిపోతాయి. ఈ విధంగా గింజలోని తేమను 14 శాతం వరకు తగ్గించవచ్చు. ఎండిన ధాన్యం మిల్లు ఆడుకొనడానికి, నిలవ వుంచడానికి పనికివస్తాయి. ఉప్పు నీరు చల్లడం వల్ల గింజలు మొలకెత్తడంగాని, గింజలు పాడవడంగాని జరుగదు.

2) పైరు పంటదశలో మూడు శాతం ఉప్పు నీరు చల్లితే పంట 10-12 రోజులు ముందుగా కోతకు వస్తుంది. ఉప్పు నీరు చల్లితే తరువాత వరం కురవకముందుగా పైరుకోసి, మామూలు చేసి, గింజలను ఆరబెట్టి నిలువ చేసుకొనవచ్చు. ఇలా మామూలుచేసి, ఉప్పుబెట్టిన ధాన్యంలో చెడి ఎక్కువశాతంగాని, మొలకెత్తడంగాని జరుగదు.

3. ధాన్యం నీటిలో దాగా తడిసిపోయిన వరిస్థితులలో అయిదు శాతం ఉప్పుగల ఇసుక లేక పొడిపట్టి తడి ధాన్యంలో సమభాగాలు (1:1) నిష్పత్తిలో దాగా కలిపితే ధాన్యంలోని తేమ 14 శాతానికి తగ్గుతుంది. ఈ విధంగా వాడిన ఇసుక గాని, పట్టిని గాని మరల వాడవచ్చు.

తడి ధాన్యాన్ని ఉప్పుతో కలిపినందువల్ల :-

1. గింజల రంగు మారదు.
2. ధాన్యంలో పుప్స తేమను మూడు నుంచి అయిదు దినాలలో తగ్గించవచ్చు.
3. ఇలా తయారుచేసిన ధాన్యం మామూలు ధాన్యం వలె మొలకెత్తుతుంది.
4. ఈ ధాన్యాన్ని చాలా కాలం నిలువ చేసుకొనవచ్చు.
5. ఇలా తయారుచేసిన ధాన్యానికి మార్కెట్టులో ధర తగ్గదు.

ఉప్పును బియ్యం తయారుచేసేటప్పుడు వచ్చు ఉపఉత్పత్తి నీళ్ళలో కొంచెం "సోడియం లేక ఫ్లోరిక్ క్లోరైడు" వేసినట్టయితే బియ్యం విరుగడి నుమారు రెండు శాతం పెరగడమేకాకుండా ధాన్యానికి చెడు రంగురాదు. ఈ పద్ధతి రలవ దంపుడు ఉడికించిన ధాన్యం ఆరబెట్టడానికి తగిన సూర్యరశ్మి లేనప్పుడు 7, 8 రోజులవరకు నీళ్ళలో నానబెట్టిన ధాన్యం చెడవు.

వండించిన పంటను, నష్టపోకుండా కోసి, మామూలు చేసి, అదా పరదడానికి పైట శ్రద్ధ ఎంతైనా అవసరం.

సంగ్రహ వార్తలు

జపాన్‌లో తుపాన్ బీభత్సం

టోక్యో, ఆగస్టు 18— సోమవారం ఉదయం తుపాను కొరియా వైపు పయనించింది. అంతకు ముందు అది జపాన్‌కు విశేష నష్టం కలిగించింది. కనీసం 15 మంది మరణించారు. మరి 24 మంది జాడ తెలియడంలేదు. ఈ సీజన్‌లో జపాన్‌కు తుపాను దెబ్బ తగలడం ఇదే ప్రథమం.

ట్రూట్‌స్కిస్టులకు సిరిమావో హెచ్చరిక

కొలంబో, ఆగస్టు 18— తన యునైటెడ్‌ఫ్రంట్ ప్రభుత్వంలో జూనియర్ భాగస్వాములుగా వున్న ట్రూట్‌స్కిస్టులు తనను, తన ప్రభుత్వాన్ని విమర్శిస్తూ బహిరంగంగా ప్రకటనలు చేయడాన్ని విరమించాలని శ్రీ లంకప్రధాని సిరిమావో బండారునాయకే కోరారు. లంక సమ సమాజ్‌పార్టీ ఉపనాయకుడు, లేబరు కోటాల మంత్రి అయిన సి. ఆర్. డి. నిల్వాడు నిన్న ప్రాసిన ఒక లేఖలో ప్రభుత్వంలో తాము కొనసాగవలసినందే నింద్రాధారిత రాజకీయాలకు స్వస్తిచెప్పగలమని వెంటనే హామీ నివ్వాలని శ్రీమతి బండారునాయకే అడేశించారు.

అణ్వస్త్రాల పరిమితికై త్వరలో ఒప్పందం: టాస్ విజ్ఞప్తి

మాస్కో, ఆగస్టు 18— అణ్వస్త్రాలను పరిమితం చేయాలనీ రైతంత త్వరలో ఒప్పందాన్ని కుదార్చుకోవాలని నిన్న టాస్ కోరింది. కీలక ఆయుధాలపై ఇది రెండవ ఒప్పందంకావాలని అది సూచించింది.

ఇండియాతో సంబంధాలపై నేపాల్ ప్రధాని ప్రకటన

ఖట్మండూ, ఆగస్టు 18— నేపాల్. ఇండియాలు ఒక దాని ఆశయాలను, అవసరాలను మరొకటి సవవగాహన చేసికొనడం ఉభయ దేశాల మధ్య సంబంధాలు మరింత పటిష్ఠంకావడానికి దోహదం కాగలదని నేపాల్ ప్రధాని చెప్పారు. సుహృద్భావంతో, పరస్పర సహకారంతో ఉభయదేశాలమధ్య మైత్రిని సుస్థిరం, దృఢతరం కాగలవన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ భవిష్యత్తుపై సందేహాలు

పీకింగ్, ఆగస్టు 18— ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ రాజకీయ భవిష్యత్తుపై చెక్కు పడుతుంటు ప్రజలుతున్న సమయంలో కంబోడియా నాయకుడు ఖియూ సాంపన్ నిన్న ఇక్కడినుంచి బయలుదేరి ఉత్తర చైనా లేపు పట్టణమైన లుటాకు రహస్యంగా బయలుదేరి వెళ్ళినట్టు తెలుస్తున్నది. ఈ లేపు పట్టణం పీకింగ్‌కు, హ్యాంగ్‌చాంగ్‌కు మధ్యలో వున్నది. ప్రిన్స్‌సిహనౌక్ క్రింపటి మే నెలనుంచి అక్కడ ప్రవాస జీవితం గడుపుతున్నారు.

నాగాల్యాండ్‌లోని ఫామ్ ప్రాంతంలో విద్రోహుల నిర్మూలన

కోహిమా, ఆగస్టు 18—నాగాల్యాండ్‌లోని మెత్తం ఫామ్‌ప్రాంతంలోనివిద్రోహులకులను పూర్తిగా నిర్మూలించినట్టు నిన్న ఇక్కడి విడుదలైన అధికార ప్రకటన తెల్పుతున్నది. కొత్తగా 13 మంది నాగ విద్రోహులు భద్రతా దళాలకు లొంగిపోయినట్టు ఈ ప్రకటన వెల్లడించింది.

శ్రీమతి గాంధి చర్యకు లేబర్ ఎం. పి. మద్దతు

న్యూఢిల్లీ, ఆగస్టు 18—లేబర్ ఎం. పి. ఇండియారీగ్ చెయిర్మన్ అయిన శ్రీ జార్జిఫర్నాండిస్ నిన్నటి 15 వ తేదీన లండన్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇటీవల తీసికొన్న తీవ్ర చర్య పూర్తిగా సమర్థనీయమైనదని పేర్కొన్నారు.

దారి మధ్యలో చిక్కుకొని పోయిన రైలు ప్రయాణీకులను చేరవేస్తున్న ఒక ఆర్.టి.సి. బస్సు ఆగస్టు 17వ తేదీన ఓటక్కల్ వద్ద ప్రమాదానికి లోనుకాగా కండక్టర్ చెందనే మరణించినట్టు, మరి అయిదుగురు గాయపడినట్లు ట్రిపల్ వార్త.

దేశంలో అపూర్వమైన సూపర్ బజార్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18 — దేశంలో ప్రప్రథమంగా నిత్య జీవితావసర వస్తువులను ప్రజలకు పంపిణీచేసే పని వర్ధా మహిళలకు ఇటీవల ఇక్కడ ఒప్పజెప్పడం జరిగింది.

ప్రధాన మంత్రి ప్రతిపాదించిన 20 అంశాల కార్యక్రమం ప్రచారం ఏర్పాటయ్యే ఇట్టి సూపర్ బజారులో ఇది మొదటిది. యాకుత్‌పురా మహిళా సూపర్‌బజారుకు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఇటీవల ప్రారంభోత్సవం చేస్తూ వెనుకబడిన తనాన్ని నిర్మూలించే మొదటి చర్యగా అల్ప సంఖ్యాక వర్గాలవారు ముఖ్యంగా ముస్లిం లు తమ మహిళలకు తదుపు చెప్పించవలసిందిగా సలహా చెప్పారు.

పబ్లిక్ కాంసనసర్సు శ్రీనివాస్ హుడ్గీస్ ఒవాసిస్ ప్రసంగిస్తూ మధ్యప్రాచ్య దేశాలలో ఎక్కడా ఇట్టి అభివృద్ధికర చర్యను తాను చూడలేదని అన్నారు.

హానోయ్‌నుంచి ఆయుధాల కొనుగోలు

పాకిస్తాన్ ప్రభుత్వం ఆసక్తి

న్యూయార్క్, ఆగస్టు 18— దక్షిణ వియత్నాం లో అమెరికా వదలివేసిన ఆయుధాలను కొనడానికి సిద్ధంగా వున్నట్టు పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తర వియత్నాం ప్రభుత్వం ఎదుట వ్యక్తంచేసినట్టు న్యూస్‌వీక్ పత్రిక నిన్న తెలియజేసింది.

పాకిస్తాన్‌కు ఆయుధాలకు హానోయ్ ద్వితీయ వనరు అనిఅధికారికవర్గాలు.

పాకిస్తాన్ ఋణంప్రాతిపదికగా ఆయుధాలను కొనుగోలుచేయాలని కోరుతున్నదని, అయితే ఉత్తర వియత్నాం ప్రభుత్వం నగదు ప్రాతిపదికపై మాత్రమే అమ్మాలని అనుకుంటున్నదని కూడా ఆ పత్రిక తెలిపింది.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు అమ్మడం సాంప్రదాయంగా వస్తున్నది.

రియాక్టర్లని స్థాణంలో భారత అణుశాస్త్రవేత్తల సామర్థ్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 18— ఇంధనంగా థోరియంను ఉపయోగిస్తూ అణు రియాక్టర్లను నిర్మించే సామర్థ్యం ఇండియాకు వుంది.

కడచిన సంవత్సరం మే 18 వ తేదీన ఇండియా శాంతియుత ప్రయోజనాలకోసం భూగర్భంలో జరిపిన అణు పరీక్ష భారత అణుశక్తి సంఘం సాంకేతిక నైపుణ్యం పట్ల విదేశాల గౌరవాన్ని ఇనుమడింపజేసింది.

ఏ బలోపేత దేశంలో పోల్చిచూసినా అణుశక్తిరంగంలో ఇండియాకు సంపన్న దాయకంగా సాంకేతిక అగ్రస్థానంవుంది.

లండన్‌లోని యూరోపియన్ స్వతంత్ర వ్యవహారాల అంతర్జాతీయ అధ్యయన సంస్థ వివిధ దేశాల అణుశక్తి రంగంలో సాధించిన విజయాలపై ఇటీవల ఒక గ్రంథం ప్రచురించింది.

అభివృద్ధి కార్యక్రమాలకై అణుశక్తిని ఉపయోగించడంలో భారతీయ అణు శాస్త్రజ్ఞుల నైపుణ్యం గురించి ఆ గ్రంథంలో ప్రశంసించడం జరిగింది.

నిర్మించతలపెట్టిన రెండు అణువిద్యుత్ మెగావాట్స్ రియాక్టర్లలో మొదటిది 1978 నాటికి ప్రారంభమయ్యే పరిస్థితి శాంతియుత ప్రయోజనాలకోసం సమీపపు పన్నెండు కంటె అణు పరీక్షలు జరపడానికి పుర్లోనియం చాలకపోవడ్డు నని తాత్కా పూర్తయినది.

అర్థిక కార్యక్రమానికి గిరిజనుల మద్దతు

ఖమ్మం, ఆగస్టు 18—ఇటీవలఖమ్మం జిల్లా పాల్వంచలో జరిగిన రాష్ట్ర గిరిజన సంక్షేమం విద్యార్థులు యువజన సంఘ సభ్యుల సమావేశంలో దేశంలోని ఆర్థిక పరిస్థితిని, ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని బలపరుస్తూ ఒక తీర్మానం చేశారు. సమావేశానికి శ్రీ చందా లింగయ్య అధ్యక్షత వహించారు.

ఈ రెండు వెనుకబడినవర్గాల వారికి ముఖ్యంగా గిరిజనులకు ఎంతో తోడ్పడగలవన్న ఆశిస్తాయాన్ని సమావేశ సభ్యులు వ్యక్తం చేశారు.

నల్లొండజిల్లాలో మైనర్ ఇరిగేషన్ పథకాలు

123 వేల రూపాయల మంజూరు

నల్గొండ, ఆగస్టు 18— నల్గొండ జిల్లాలోని 15 పంచాయతీ సమితులలో మైనర్ ఇరిగేషన్ పథకాల అభివృద్ధికి జిల్లాపరిషత్ స్థాయి సంఘం 123 వేల రూపాయలు మంజూరు చేసింది.

జిల్లా పరిషత్ ఒకటి, రెండు మూడు స్థాయి సంఘాల సమావేశం ఇటీవల జిల్లా కలెక్టర్ శ్రీ పి. పి. పిరియడ్స్ అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో జిల్లాలో వ్యవసాయోత్పత్తి కార్యక్రమాన్ని సమీక్షించారు.

మినీహైడ్రికాన్ రిమ్యూనిటీ ఇరిగేషన్ పథకాల విషయంలో మధ్యంతర పథకం క్రింద రెండు లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు జిల్లాకలెక్టరు తెలియజేశారు. ఈ పథకం క్రింద 8 పథకాలు అభివృద్ధి చేస్తారు.

రెండవ స్థాయి సంఘం జిల్లాలో సహకార సంస్థలు పనిచేస్తున్న తీరు గురించి సమీక్షించింది.

జిల్లాలోని 703గ్రామ పంచాయతీలలో 143 పంచాయతీలు నూటికి నూరు శాతం పన్నులు వసూలుచేసినట్టు సభ్యులకు తెలియజేశారు.

అధ్యాపకుల జీతాలలో సహకార అర్థికధారాన్ని అంతా భరించడానికి కమిటీ నిర్ణయపడితే తప్ప జిల్లాలో హైస్కూల్‌కుడుపు పతింతరానికి మూడవ స్థాయి సంఘం నిర్ణయించింది.

సేవా దృక్పథంతో విధుల నిర్వహణ

మహిళా సంక్షేమ శాఖ ఉద్యోగులకు మంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, ఆగస్టు 18— ఇటీవల చిత్తూరు జిల్లా పరిషత్ హాలులో జరిగిన మహిళా శిశు సంక్షేమం శాఖ ఫీల్డ్ సిబ్బంది సమావేశంలో రాష్ట్ర మహిళా సంక్షేమ శిశు సంక్షేమం శాఖ మంత్రిణి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి మాట్లాడుతూ, రానున్న సంవత్సరాలలో మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున కొనసాగడానికి అవసరమయ్యే నిధులను సమకూర్చుతున్నట్టు తెలిపారు.

సంక్షేమం కార్యక్రమాలు నిర్వహించే వారికి మానవతా దృక్పథం, మైత్రీభావం వుండడం అవసరం అని. అవి వారికి అభరణాలుగా శోభిస్తాయని అన్నారు.

నిజాయితీతోను, దీక్షాహంతోను విధులను నిర్వహించాలని మంత్రిణి శ్రీమతి లక్ష్మీదేవి ఉద్యోగులకు విజ్ఞప్తిచేశారు.

జిల్లా మహిళా శిశు సంక్షేమం శాఖాధికారిణి కుమారి ఎస్. సుబ్బమ్మదాయి జిల్లాలో మహిళా శిశు సంక్షేమం శాఖ ద్వారా కొనసాగిన కార్యక్రమాలు వివరిస్తూ ఒక నివేదికను చదివారు. మహిళా శిశు సంక్షేమం శాఖ నిర్వహించే కార్యక్రమాలకు పంచాయతీరాజ్ సంస్థల సహాయ సహకారాలు వుంటేట్టు చూస్తానని జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ వి. రామస్వామిరెడ్డి హామీ ఇచ్చారు.

జనవాక్యం

బిసుకొండ రైలు స్టేషన్ అభివృద్ధి అవశ్యకత

గుంటూరు జిల్లా బిసుకొండ రైలు స్టేషన్‌లో కనీసం త్రాగడానికి మంచి నీరు లేకప్రయాణీకులుదాహపడుతున్నారు.

బిసుకొండ రైలు స్టేషన్‌కు చుట్టుప్రక్కల 50 మైళ్ళలో స్టేషన్‌లేదు. ప్రకాశం జిల్లాలో కొంతభాగం, నెల్లూరు జిల్లాలో కొంతభాగం, గుంటూరు జిల్లాలో కొంత భాగంలోని ప్రయాణీకులు ఇక్కడి నుంచి ప్రయాణింప వలసినదే.

సరయిన వేళలో రైళ్ళు నడపనందున ఎక్కువ మంది ప్రయాణీకులు హెచ్చు చార్జీలతో ఆర్.టి.సి. బస్సులలో ప్రయాణం చేస్తుంటారు.

పట్టణానికి కొద్ది దూరానవున్న అగ్రహారం గుండాల రాగిగనుల పని అభివృద్ధిదృష్ట్యా ఈ స్టేషన్‌ను అభివృద్ధిపరచవలసిన అవశ్యకత ఎంతేని వున్నది.

స్టేషన్‌లో పరతరగతి వెయిటింగ్ రూమును, త్రాగడానికి మంచినీటిని వెంటనే ఏర్పాటు చేయవలసివున్నది.

గుంటూరులో ఉదయం బయలుదేరే 271 వ నెంబరు రైలును దొనకొండ వరకు పొడిగించవలసినదిగా ప్రయాణీకులు కోరుతున్నారు.

హనుమయ్య, బిసుకొండ

"అంతర్జాతీయ దినరేఖ"

ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు తొమ్మిదవ తరగతికి కొత్తగా సాంఘిక శాస్త్రాన్ని ప్రచురించారు.

భౌతిక భూగోళశాస్త్రంలో మూడవ పాఠం "కాల నిర్ణయము—అంతర్జాతీయ దినరేఖ" ఇందులో చివరి పేరాలో పరస్పర విరుద్ధమైన విషయాలు వున్నాయి.

"పడమటి నుంచి తూర్పునకు ప్రయాణము చేయు ఓడ ఈ అంతర్జాతీయ దినరేఖను దాటినచో ఆ తేదీకి ఒక రోజును కలపాలి. కాని, తూర్పు నుంచి పడమరకు ప్రయాణము చేయు ఓడ దీనిని దాటినచో ఆ తేదీకి ఒక రోజును తగ్గించాలి." అని వున్నది.

"తూర్పునకు ప్రయాణము చేయుచున్నఓడ సోమవారం ఉదయం ఏడుగంటలకు ఈ రేఖ దాటిన అది ఆదివారం ఉదయం ఏడు గంటల సమయంగా మారుతుంది" అని కూడా వున్నది.

గ్రంథకర్తలు సూచించినట్టు సోమవారానికి ఒకరోజును కలిపితే ఆదివారం ఎలా వస్తుందో అర్థంకాదు.

"పడమటికి ప్రయాణంచేయు ఓడ సోమవారం ఉదయం ఏడు గంటలకు ఈ అంతర్జాతీయ దినరేఖాంశమును దాటిన అది మంగళవారం ఉదయం ఏడు గంటల సమయంగా మారుతుంది" అని వ్రాశారు.

సోమవారానికి ఒక రోజును తగ్గిస్తే మంగళవారం ఎలా వస్తుంది ?

వేరా చివర కూడా ఏక ఓడ తూర్పునకు ప్రయాణిస్తూ ఈ రేఖను దాటితే ఒక రోజు కలవడం. అదే ఓడ పడమటి దిశకు ప్రయాణం చేస్తే ఒక రోజు తగ్గించడం చేయాలి" అని వున్నది.

గ్రంథ రచయితలు అభిప్రాయాన్ని వ్యక్తీకరించడంలో పొరపడినారని భావించాలి. యదార్థానికి తూర్పుదిశగా పయనించే ఓడ ఈ రేఖను దాటితే ఒక రోజును తగ్గించాలి. పడమటి దిశగా వెళ్ళే ఓడ ఈ రేఖను దాటితే ఒకరోజును కలుపుకోవాలి.

ఒక ఓడ తూర్పుకు ప్రయాణం చేస్తూ ఈ అంతర్జాతీయ దినరేఖను అదివారం ఉదయం ఏడు గంటలకు దాటితే అదివారం ఉదయం ఏడు గంటల సమయంగా చూపుతుంది. అదే ఓడ పడమటికి పయనిస్తూ ఈ రేఖను శనివారం ఉదయం ఏడు గంటలకు దాటితే అదివారం ఉదయం ఏడుగంటల సమయంగా అది చూపుతుంది.

బోయినపల్లి రామారావు, ఓబులవారం—2.

ముమ్మూర్ హైస్కూలు

నిజామాబాద్ జిల్లా అచ్చాడు తాలూకా ముమ్మూర్‌లోని పరిషత్ హైస్కూల్ భవనానికి మరమ్మతు పని సంవత్సరాలనుంచి జరగనేతట లేదు. వర్షం పడిన రోజున విద్యార్థులను పరిశీలించవలసి వస్తున్నది. వారి చదువుకు ఆటంకం కలుగుతున్నది. వెంటనే ఈ పాఠశాల భవనాన్ని బాగు చేయించవలసినదిగా కోరుతున్నాను.

ఈ పాఠశాలకు చెందిన కొందరు ఉపాధ్యాయులు ఎనిమిది కిలోమీటర్ల దూరానవున్న బింగల్‌నుంచి ప్రతి రోజు బడికి ఉదయం 11, 12 గంటలవరకు వస్తూనే వుంటారు. విద్యార్థుల బోధనకు ఆటంకం కలుగుతున్నది. దయచేసినవారు ఇక్కడికే వుండేట్టు చూడప్రార్థన.

బి. నరసయ్య, ముమ్మూర్

గుంటూరు లేఖ

తగు భవనాలు లేని గుంటూరు సూపర్‌బజార్

గుంటూరు పట్టణ బహిర్గత ప్రదేశంలోవున్న ప్రభ్యాసంపత్తిడియం భవనంలో 1960 జనవరి నెలలో మామూలుస్థాయిలో గుంటూరు పౌరులు అవసరాలను తీర్చే నిమిత్తం కల్పవల్లి కోపరేటివ్ స్టోర్సు లిమిటెడ్ అనే సూపర్ బజారును గుంటూరులో ప్రారంభించారు. ఈ సూపర్ బజారును 1972 అగస్టులో పట్టణం మధ్యలో వున్న యల్. పి. ఆర్. సెంట్రల్ భవనాలకు తరలించారు.

మొదటి దశాబ్దిలో నష్టం అమ్మకం చేసి, 1974—75 సంవత్సరంలో 94 లక్షల అమ్మకంతో కొంత ప్రగతిని సాధించి కొద్ది లాభం

అమెరికా, రష్యాలతో ఇండియా సంబంధాలు

జాతీయ ప్రయోజనాలు, మౌలిక విధానానికి విరుద్ధంగా లేవని శ్రీ చవాన్ స్పష్టీకరణ

సిరిమావో విభ్రమం

(1వ పేజీ తరువాయి)

దేశాలకు అనుకూలమైన మితవాదశక్తులదే దార్యత అని హంగరియన్ ఎత్రికలు ఆరోపించాయి. అయితే అతివాదశక్తులు కూడా కారణం కావచ్చునని కొన్ని పత్రికలు వ్రాశాయి.

అతివాదధోరణికి మొగ్గుచూపే ఇండియా అనుకూల ప్రభుత్వాన్ని సైనిక తిరుగుబాటులో పడగొట్టిన నూతన ప్రభుత్వం పశ్చిమ దేశాలపట్ల ప్రదర్శిస్తున్న అనుకూల వైఖరికి, అసలు బంగ్లాదేశ్‌లో జరిగిన సంఘటనలకు పరిణామాలు ముడిపెడుతున్నారు.

కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక నెస్ట్ బిద్యాగ్ సంపాదకీయంలో ఇలా పేర్కొన్నది.

"ఇండియాలో ఇందిరా గాంధి ప్రభుత్వం గైకొన్న చర్యలపై అభివృద్ధి నిరోధక శక్తుల ప్రతిఘటన అనంతరం బంగ్లాదేశ్‌లో సైనిక తిరుగుబాటు జరగడం గమనార్హం. ఇండియాలో ప్రతిపక్షాలకు వెలుబడిగల విదేశాల పద్ధతి వుంది."

జపాన్ పత్రికల వ్యాఖ్యలు

టోక్యో, ఆగస్టు 18— ఐరుగు దేశాలలో ఏమి జరుగుతుందో బంగ్లాదేశ్ సైనిక తిరుగుబాటు నిరూపించిందని జపాన్‌లోని మూడు ప్రముఖ పత్రికలు వ్రాశాయి.

"సైనిక తిరుగుబాటు అనంతరం సుస్థిరత తీసుకొనిరావడం చాలా కష్టం. బంగ్లాదేశ్ పరిస్థితివల్ల ఇండియాలోని రాజకీయాలపై గణనీయమైన ప్రభావం వుంటుంది" అని విశేషమైన సర్క్యులేషన్‌గల అషాహిషింబన్ వ్రాసింది.

కొత్త ప్రభుత్వం మూడు సమస్యలను ఎదుర్కొంటుందని ఆ పత్రిక పేర్కొన్నది. నూతన ప్రభుత్వం ఏ రాజకీయ సిద్ధాంతాన్ని అనుసరించాలి. క్లిష్టమైన అంతర్జాతీయ వాతావరణంలో ఎలాంటి దౌత్యనీతిని అనుసరించాలి. చిన్నదిన్నపైపోయిన జాతి ఆర్థిక వ్యవస్థను ఎలా సమకూర్చాలన్నది కొత్త ప్రభుత్వం సమస్య అని కూడా వివరించింది.

బంగ్లాదేశ్ పరిస్థితిలో జోక్యం చేసుకొనకుండా అగ్రరాజ్యాలు నిగ్రహించుకోవాలి. అవి చేయవలసినదల్లా సహృదయంతో సమర్థించడమేనని ఆ పత్రిక పేర్కొన్నది.

న్యూఢిల్లీ, ఆగస్టు 17— మౌలిక విధానానికి, జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా అమెరికా, రష్యాలతో మైత్రి సంబంధాలను, పరస్పర సహకారానికి ఇండియా పాటుపడుతున్నదని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ చవాన్ పునరుద్ఘాటించారు.

"ఇండియా తన మౌలికమైన జాతీయ ప్రయోజనాలను శాంతి, ప్రపంచ భద్రత సమానతా సూత్రాలు, పరస్పర శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని ఆ రెండు మహా శక్తులతో అగ్రరాజ్యాలతో సంబంధాలను కొనసాగిస్తున్నది" అని ఆయన "ది సోషలిస్ట్ ఇండియా" స్వాతంత్ర్య దినోత్సవ సంచికలో వ్రాశారు.

గతంలో ఇండో-అమెరికన్ సంబంధాలు క్షీణించిపోవడానికి బాధ్యత అమెరికాదేనని, మన ప్రయోజనాలకు అత్యంత కీలకమైన కొన్ని అంశాలపట్ల అమెరికా అనుసరించిన విధానమే సంబంధాల క్షీణతకు కారణమని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడినవని, అయితే పాకిస్తాన్‌కు ఆయుధ సప్లయిపై ఆంక్షలను ఈ సంవత్సరం ప్రారంభంలో తొలగించడం తిరిగి వ్యతిరేక పరిస్థితిని సృష్టించిందని విదేశీ వ్యవహారాల మంత్రి పేర్కొన్నారు.

సోవియెట్ యూనియన్ విషయంలో చూస్తే ఉభయ దేశాలమధ్య క్రమక్రమంగా స్నేహం, సహకారం పెంపొందుతున్నదని, సోవియెట్ విధానాలు భారత రాజకీయ స్వాతంత్ర్యం, ఆర్థిక స్వావలంబనను పటిష్టం చేసేవిధంగా వున్నవని ఆయన కొనియాడారు.



సమస్తిపూర సమీపాన పరధలపల్లి గంట్లుపడిన రైలుమార్గంలో చిక్కుకొన్న ప్రయాణీకులకు ఆహార పదార్థాలు చేరవేస్తున్న ఐ. ఏ. ఎఫ్. హెలికాప్టర్

సాధారణ వ్యాధులను ఉపకరించే మరొక 39 రకాల మందుల ఉత్పత్తి

ప్రభుత్వరంగం ఫ్యాక్టరీలలో ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 17— సాధారణ వ్యాధులచికిత్సకు అవసరమయ్యే మరొక 39 రకాల మందుల ఉత్పత్తి వివరాలను హైదరాబాద్ సింథటిక్సు ప్రగ్స్ కర్మాగారంలోని పరిశోధన విభాగం రూపొందించినట్టు ఐ.డి.పి.ఎల్. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎల్. కె. కెల్ నేడిక్కడ వెల్లడించారు.

దేశంలో విశేషంగా కన్పించే టి. బి. మలేరియా, కుష్ఠు, మధుమేహంవంటి వ్యాధుల చికిత్సకు ఈ మందులు ఉపకరించగలవని ఆయన అన్నారు. విటమిన్ల లోపంవల్ల సంభవించే వ్యాధులను, కుదర్చడానికి కూడా కొత్త మందులు రూపొందించబడినట్టు ఆయన వివరించారు.

ఈ మందులను వాణిజ్య స్థాయిలో ఉత్పత్తి చేయడం అప్పుడే ప్రారంభమైందని కూడా ఆయన వెల్లడించారు.

మరొక నాల్గు కొత్త కర్మాగారాల స్థాపన

ప్రభుత్వ రంగంలో మందులను ఉత్పత్తిచేసే మరొక నాల్గు కర్మాగారాలను స్థాపించడంతోపాటు, హైదరాబాద్, ఋషీకేశ్‌లలో వున్న ఫ్యాక్టరీల ఉత్పాదకతను రెట్టింపు చేయడం జరిగుతుందని కూడా ఆయన వెల్లడించారు.

835 లక్షల అర్థంతో నికోటిన పైడ్ ఫ్యాక్టరీని ఉత్తర బీహార్‌లోని బేటియా వద్ద, గురగాన్‌వద్ద 3.5 కోట్ల అర్థంతో మామూలు మందుల ఫ్యాక్టరీ నెలకొల్పడం జరుగుతుందని ఆయన అన్నారు.

ట్రాక్టర్ ట్రైల్ పంపిణీ కమిటీ

కృష్ణా జిల్లా యజమానుల సంఘంచే ఏర్పాటు

విజయవాడ, ఆగస్టు 17— పెద్ద పంపిణీకి జిల్లా స్థాయిలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించినట్లు కృష్ణాజిల్లా ట్రాక్టర్ల యజమానుల సంఘం తీర్మానించింది.

సంఘం కార్యవర్గ సమావేశం నిన్న ఇక్కడ సోనోవిజన్ హాలులో శ్రీ ఉ. మధుసూదనరావు అధ్యక్షతన జరిగింది.

సమావేశానికి జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శ్రీ డి.పి.ఎల్.ఎన్. మూర్తి కూడా హాజరయ్యారు.

తొలుత ప్రధాని ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంపట్ల తమ మద్దతు ప్రకటించారు.

పెద్ద పంపిణీ కమిటీలో వున్నవు కృష్ణా సంఘం శ్రీ పద్దినేని వెంకట్రామయ్యను, తూర్పు కృష్ణాసంఘం శ్రీ ఎం. ఎ. రషీదును అధ్యక్షులు నియమించారు.

జిల్లాలో 470 పెద్ద ట్రాక్టర్లు, వెయ్యి వరకు చిన్న ట్రాక్టర్లు వున్నాయని, వాటికి పైట్లు పూర్తిగా సప్లయి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

కార్మికులలో వర్గవైషమ్యం సంక్షేమ కృషికి అవరోధం

గుంటూరు సదస్సులో శ్రీ వి.బి. రాజు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఆగస్టు 17— జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు రాష్ట్ర శాఖలోని వర్గాల వైషమ్యాలవల్ల పారిశ్రామిక రంగంలో కార్మిక సంక్షేమ కృషికి విఘాతం కలుగుతున్నదని, కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఉపనాయకులు శ్రీ వి.బి. రాజు నేడిక్కడ అన్నారు. ఆత్యంత పరిస్థితిలో కార్మికులంతా ఐకమత్యంతో కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేటి సాయంత్రం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన సుమారు అయిదువేల మంది కార్మిక ప్రతినిధులు పాల్గొన్న ఐ. ఎన్. టి. యు. సి. ప్రాంతీయ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ శ్రీ రాజు ఈ విషయం చెప్పారు.

ప్రధాని 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమానికి కార్మికులు మద్దతు ప్రకటించి నందుకుఆయన హర్షం వెలిబుచ్చారు.

జాతీయ ఐక్యత, కులమత రహిత విధానం, ప్రజాస్వామ్యం, సామ్యవాద సమాజ నిర్మాణానికి కంకణం కట్టుకున్న వారిని ప్రగతి నిరోధక శక్తులు నిర్మూలించాలని చూస్తున్నాయని శ్రీ రాజు అన్నారు.

కార్మికుల సంక్షేమానికి మారిన ఆర్థిక కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అజీజ్ ఇమామ్ ప్రసంగిస్తూ నిత్యావసర వస్తువులను నిల్వజేసి, ధరలను పెంచే ద్రోహ శక్తులను నిర్మూలించాలన్నారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి కృష్ణారావు ప్రసంగిస్తూ, ప్రతి కార్మికుడు సైనికుడుగా కష్టపడి పనిచేసి, ఉత్పత్తిని ఎక్కువ చేయాలని శ్రీమతి గాంధి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.

శ్రీ అంజయ్య హెచ్చరిక

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ప్రసంగిస్తూ ఫ్యాక్టరీలలో కార్మికులను భాగస్వాములుగా చేయడానికి సత్వర చర్యలు తీసుకుంటున్నామని, హైదరాబాద్ ఆర్విన్ ఫ్యాక్టరీలో ఒక కార్మికుని డైరెక్టర్‌గా చేశామని చెప్పారు.

సక్రమంగా నడవని మిల్లులను పారిశ్రామిక పునర్నిర్మాణ సంస్థ స్వాధీనం చేసుకోవచ్చునని ఆయన అన్నారు.

కార్మికులను తొలగించే యాజమాన్యం చర్యలను ఇక ప్రభుత్వం సహించదని శ్రీ అంజయ్య స్పష్టంచేశారు.

తొలుత ఆహ్వానసంఘ అధ్యక్షుడు శ్రీ జి. వి. ఆంజనేయశర్మ ప్రసంగిస్తూ ఆత్యయిక పరిస్థితి ప్రకటించడాన్ని సమర్థించారు.

ఆత్యయిక పరిస్థితి కారణంగా కార్మిక చట్టాల సవరణ, కార్మిక వివాదాల యంత్రాంగం సంస్కరణ సులభమౌతుందని అన్నారు.

పారిశ్రామిక వివాదాల చట్టంలోని 10వ నిబంధనను సవరించి, పారిశ్రామిక సంబంధాల కమిషన్‌ను ఏర్పరచాలని కోరారు. పొగాకు పరిశ్రమలో బోనస్ ఎగగొట్టడానికి యజమానులు ఎలా ప్రయత్నిస్తున్నదీ వివరించి, ఆ లోపాన్ని తొలగించడానికి చట్టాన్ని సవరించాలనికోరారు.

సభలో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. వెంకట్రామయ్య, శాసనసభ్యులు సర్వశ్రీ నాజర్ బేగ్, వల్లభరావు వి. వి. సుబ్బారావు, పీటర్‌పాల్ డాక్టర్ సతీష్ ఉన్నిసాబేగం ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ వి.బి. రాజు ప్రభృతులుగుంటూరు వచ్చినప్పుడు రైల్వే స్టేషనులో వేలాది కార్మికులు వారికి స్వాగతం చెప్పారు.

తొలుత శ్రీ దరువూరి వీరయ్య నాయకులను వేదికపైకి ఆహ్వానించారు.

ప్రధాని ప్రకటించిన ఆర్థిక కార్యక్రమాన్ని సమర్థిస్తూ శ్రీ ఇన్నయ్య ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభలో ఆమోదించారు.

సదస్సు జయప్రదం కావాలని ప్రధాని శ్రీమతి గాంధి, కేంద్ర మంత్రులు శ్రీ త్రిపాఠి, శ్రీ వి.సి.శుక్లా, కాంగ్రెసు అధ్యక్షులు డి.కె. బారువా ప్రభృతులు సందేశాలు పంపించారు.

కొత్తగూడెంలో వడ్డీ వ్యాపారి అరెస్టు

35 లక్షల విలువగల ఆభరణాలు, ఆస్తి స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, ఆగస్టు 17— స్థానిక వడ్డీ వ్యాపారి ఎస్. రంగయ్య ఇంటిపై పోలీసులు ఇటీవల దాడిచేసి, లెక్కలలో చూపించని సుమారు 80 వేల రూపాయల విలువచేసే ఇత్తడి పాత్రలు, 1.70 లక్షల రూపాయల విలువచేసే 177 కిలోల వెండి ఆభరణాలు, ఒక లక్ష ఆరు వేల రూపాయల విలువచేసే బంగారునగలు స్వాధీనం చేసుకున్నారు.

వడ్డీ వ్యాపారిని కస్టడీలోకి తీసుకున్నారు.

అదనంగా 50 లక్షల హెక్టార్ల సాగుకు కృషి

కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 17— అయిదవ ఎంవర్షప్రణాళికలోని వచ్చే నాలుగు సంవత్సరాలలో అదనంగా 50 లక్షల హెక్టార్ల భూమి సాగులోకి తీసుకురావడానికి పరిపాలనా యంత్రాంగాన్ని సన్నద్ధం చేస్తున్నట్టు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

"సోషలిస్టు ఇండియా" స్వాతంత్ర్య దినోత్సవ సంచికలో వ్రాసిన వ్యాసంలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఈ విషయం తెలియజేశారు. 'ఇరిగేషన్' అభివృద్ధి త్వరితం చేయాల్సివుంటుంది. అందువల్ల హరితవిప్లవాన్ని దేశంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరింప జేయగలమని ఆయనఅన్నారు.

వ్యవసాయాభివృద్ధి వ్యూహం, సాధ్యమైనంతవరకు ప్రకృతిపై వ్యవసాయం ఆధారపడకుండా వుండేటట్టు వుండాలని ఆయన అన్నారు.

"అందువల్లనే ప్రధానిశ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించిన 20 సూత్రాల కార్యక్రమంలో ఇరిగేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ముఖ్యమైన ఆ కార్యక్రమాన్ని అదనులుజరిపడానికి అవసరమైన నిధులు సేకరించవలసి వుంటుందని ఆయన చెప్పారు.

కుటుంబ కుటుంబాల పరిమితిచట్టాలు మిగులు భూమి పంపకం గ్రామీణ ఋణబాధ విముక్తితోసహా సంస్కరణలు త్వరితగతిని అమలుజరిపితే వ్యవసాయం ఉత్పత్తికి ఎంతగానో తోడ్పడతాయని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

బంగాదేశ్ సరిహద్దు ప్రాంతాలలో దోపిడీ

జెహరాన్, ఆగస్టు 17—హత్యగావింపబడిన షేక్ ముజిబ్ అనుయాయులకు, కొత్త పాలకవర్గం అనుయాయులకుమధ్య ఇంకా పోరాటం జరుగుతున్నట్టు ఇరానియన్ టెలివిజన్ సంస్థ నేడు వెల్లడించింది.

సరిహద్దు ప్రాంతాలలో పోరాటాలు చెలరేగుతున్నాయని తిరుగుబాటు జరిగిన 48 గంటల తరువాత కూడా సరిహద్దులు ఇంకా మూసబడే ఉన్నాయని ఈ సంస్థ పేర్కొన్నది.

ఎమెర్జెన్సీ గుర్తింపు

కలకత్తా, ఆగస్టు 17—నూతన బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని ఎమిని అరబ్ రిపబ్లిక్ గుర్తించినట్టు రేడియో బంగ్లాదేశ్ నేటి రాత్రి తెలియజేసింది.

నూతన బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించిన దేశాలలో ఇది.నాల్గవది.

బంగ్లాదేశ్ పేరు మార్చలేదని వెలడి

కలకత్తా, ఆగస్టు 17— బంగ్లాదేశ్ పేరును మార్చడం జరుగలేదని, అది "పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ బంగ్లాదేశ్" అనే వ్యవహరించబడుతున్నదని ఢాకా రేడియో ప్రసారాలనుబట్టి స్పష్టపడుతున్నది.

ఇండోనీషియా అధ్యక్షుడు సుహార్తోకు బంగ్లాదేశ్ అధ్యక్షుడు ముష్తాక్‌అహమ్మద్ పంపిన అభినందన సందేశాన్ని రేడియోలో ప్రకటిస్తూ ముష్తాక్‌అహమ్మద్‌ను 'పీపుల్సు రిపబ్లిక్ ఆఫ్ బంగ్లాదేశ్' అని ఈ రేడియో పేర్కొన్నది

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజి ఆఫీసులపై నిఘా కమిటీలు

జిల్లా స్థాయిలో ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశం

దేశంలో సిమెంట్ ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 17— బొగ్గు సప్లయిలో పరిస్థితి చెప్పుకోదగినంతగా మెరుగుకావడం వల్ల సిమెంటు ఫ్యాక్టరీలలో ఉత్పత్తి పెరిగింది. ప్రస్తుత సంవత్సరంలో సిమెంటు ఉత్పత్తి 160 లక్షల టన్నులకు మించవచ్చునని భావిస్తున్నారు.

జూన్ నెలలో సిమెంటు పరిశ్రమ 13.25 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తి చేసి రికార్డు స్థాపించింది. జులై నెలలో 14 లక్షల టన్నులు ఉత్పత్తిఅయి వుంటుందని అందనా వేస్తున్నట్టు అధికార వర్గాలు తెలియజేశాయి.

బొగ్గు, విద్యుచ్ఛక్తి పూర్తిగా సప్లయి చేస్తే సిమెంటు పరిశ్రమ పగటున ఉత్పత్తి శక్తిలో 95 శాతం ఉత్పత్తి చేయగలస్థితిలో వుంది.

న్యూఢిల్లీ, ఆగస్టు 18— పారిశ్రామిక శిక్షణ సంస్థలు, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసులు పనిచేస్తున్న తీరు తెన్నులను గమనించడానికి, అవినీతి, అక్రమపక్షపాతం లాంటగొంతిరతనానికి పాల్పడుతున్నట్టు వచ్చిన ఆరోపణలపై సత్వర చర్యలు గైకొనడానికి వీలుగా ప్రతి జిల్లాలోను ప్రత్యేకంగా కమిటీలను నియమించవలసినదని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం ఆదేశించింది.

కమిటీలలో వైస్-ఛాన్సలర్లు, ప్రిన్సిపాల్స్, యువజన నాయకులు సంఘసేవకులు వుంటారు.

కమిటీలు సమర్థంగా పనిచేయడానికి విద్యాసంస్థలు పనిచేస్తున్న తీరుగురించి ప్రభుత్వానికి కమిటీలనుంచి నిర్దిష్ట వ్యవధులలో నివేదికలు అందాలని కేంద్రం సూచించింది.

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని సజీవంగా ఉన్నట్టు వెల్లడి

ముష్తాక్ అహమ్మద్‌తో ఢాకాలో చర్చలు జరిపినట్టు బంగాదేశ్ రేడియో వెల్లడి

కలకత్తా, ఆగస్టు 17— బంగ్లాదేశ్ మాజీ ప్రధాని మన్సూర్ అలీ సజీవంగా ఉన్నారని బంగ్లాదేశ్ రేడియో నేడు ప్రసారం చేసిన వార్తలవల్ల తెలుస్తున్నది.

గత శుక్రవారం తిరుగుబాటు అనంతరం మన్సూర్ అలీ పేట రేడియోలో వివరావరం ఇదే మొదటిసారి.

మన్సూర్ అలీ బంగ్లాదేశ్ అధ్యక్షుడు ముష్తాక్‌అహ్మద్‌ను నేడు ఢాకాలో కలుసుకొని, కొంతసేపు ఆయనతో గడిపినట్టు ఢాకా రేడియో పేర్కొన్నది.

అయితే వారి చర్చలకు సంబంధించిన వివరాలు వేటినీ ఈ రేడియో పేర్కొనలేదు.

శుక్రవారం తిరుగుబాటులోముజిబ్‌తో వాటు మన్సూర్‌అలీని కూడా అంతమొందించడం జరిగినట్టు భావించడం జరిగింది.

గయ, ఆగస్టు 17—వివి బ్యూహణలో అశ్రద్ధచూపినందుకుగాను స్థానిక జనానా ఆస్పత్రిలోని సివిల్ సర్జన్‌ను, మూడిరం పెండెంట్‌ను సస్పెండుచేస్తూ బీహార్ ఆరోగ్య మంత్రి ఉత్తర్వు జారీచేశారు.

పాఠశాల స్థాయిలో అభిరుచినిబట్టి రెండు రకాల పాఠ్యప్రణాళికలు

జాతీయ సభలో కేంద్ర విద్యామంత్రి సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 18—కొత్తవిద్యా పద్ధతిలో సైన్సు, గణితం, సాంఘిక శాస్త్రాలలో రెండు అంచెల పాఠ్యాంశాలను ప్రవేశపెట్టనుంగనిని శ్రద్ధగా పరిశీలించవలసిందిగా పాఠ్యాంశాలపై జాతీయ సభను కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి ప్రొఫెసరు సాదుల్ హసన్ కోరారు.

ఏ సిద్ధాంతం ప్రారంభిస్తూ, ఈ మూడు పాఠ్యాంశాలను తయారుచేసే ఒక రకం పాఠ్యాంశాలను మెట్రిక్ 10 సంవత్సరాలు హామాలు విద్యార్థులకని ఉద్దేశించవచ్చునని, రెండవ పాఠ్యాంశాలను ఆయా అంశాలలో ప్రత్యేక అభినివేశం వుండి, ఉన్నత విద్యాశిక్షణ పొంది, పరిశోధనలు చేయదలిచే విద్యార్థులకని నిర్దేశించవచ్చునని ప్రొఫెసర్ హసన్ అన్నారు.

వాత విద్యా విధానంలోపలి ఎనిమిదవ తరగతి తరువాత విద్యార్థులను రెండు స్పష్టమయిన తరగతులుగా విభజించాలని తమ ఊహించడం లేదని కేంద్ర విద్యాశాఖ మంత్రి స్పష్టంచేసి, దాగా లోపించి రూపొందించిన పద్ధతుల ద్వారా విద్యార్థులు పాఠ్యాంశాలను పూర్తిచేయగలగడానికి అనుగుణంగా ఈ రెండు అంచెల పద్ధతిని రూపొందించవచ్చునని అన్నారు.

నిపుణుల సంఘం కొత్తవిద్యాబోధన పద్ధతిలో మొదటి పది సంవత్సరాలు, ఆ తరువాత రెండు సంవత్సరాలు, అటు తరువాత మరి మూడు సంవత్సరాలు లోపించవలసిన పాఠ్యాంశాలను సంబంధించిన ప్రత్యేక నివేదికను రెండు రోజులు జరిగే ఈ సభలో చర్చిస్తారు.

దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు నెలకొని విద్యా సంచాలకులు, విద్యా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు 200 కు పైగా సభకు హాజరవుతున్నారు. దేశంలోని పాఠశాలలు మొదటి పది సంవత్సరాలు ఏమి బోధించాలి అనే అంశంపై జాతీయఫ్రాయాన్ని రూపొందించడానికి ఈ సభ యత్నిస్తుంది.

పాత విద్యా విధానంలోని లోపాలను ప్రొఫెసర్ సాదుల్ హసన్ ఏర్పాటు కొంతమంది అన్ని నైపుణ్యాలు నేర్చుకొని, మరికొంతమంది నైపుణ్యాలే లేకుండాను, ఏదో కొద్దిపాటి నైపుణ్యంపై ఉండడం ఏ దేశానికి శ్రేయస్కరం కాదని అన్నారు.

ఈ ఆధునిక యుగంలో ఈ బోధనాంశాల పరిజ్ఞానం కొంత అవసరం అని ఆయన వివరించారు.

కొత్త పద్ధతిలో ఊహించిన పని అనుభవం పరోక్ష కొత్త బోధనాంశం మాత్రమే కాదని, ఉత్పత్తి నైపుణ్యాన్ని అని పెంపొందించే అవకాశంకలదని, ఇందుకు సంబంధించిన అభిరుచులు, ఉపాధ్యాయులుగుర్తించుకోవాలని మంత్రికోరారు.

ఆధునిక ఎలెక్ట్రానిక్ పరికరాల వంటి వాటిని ఉపయోగించడంలో పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి కొంత పుంతడం అవసరంఅని ఆయన అన్నారు.

వ్యవసాయం పిల్లవంటి వాటిని నేర్పడానికి పాఠశాలలలో వ్యవసాయ క్షేత్రాలుండడం అవసరం అని ఆయనఅన్నారు.

విద్యార్థులు ఉపయోగపడే బోధనాంశాలలో చేసిన ఇతర అంశాలను రూపొందించే సంగతిని పరిశీలించవలసిందిగా సభను కేంద్ర మంత్రి కోరారు.

నిపుణుల సంఘం కొత్తవిద్యాబోధన పద్ధతిలో మొదటి పది సంవత్సరాలు. ఆ తరువాత రెండు సంవత్సరాలు. అటు తరువాత మరి మూడు సంవత్సరాలు లోపించవలసిన పాఠ్యాంశాలను సంబంధించిన ప్రత్యేక నివేదికను రెండు రోజులు జరిగే ఈ సభలో చర్చిస్తారు.

దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు నెలకొని విద్యా సంచాలకులు, విద్యా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యావేత్తలు 200 కు పైగా సభకు హాజరవుతున్నారు. దేశంలోని పాఠశాలలు మొదటి పది సంవత్సరాలు ఏమి బోధించాలి అనే అంశంపై జాతీయఫ్రాయాన్ని రూపొందించడానికి ఈ సభ యత్నిస్తుంది.

పాత విద్యా విధానంలోని లోపాలను

'రాష్ట్ర సర్వీసులుగా చేయాలి'

పంచాయతీరాజ్ ఉద్యోగుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17— పంచాయతీరాజ్, జిల్లా పరిషత్ ఉద్యోగాలను రాష్ట్ర సర్వీసులుగా చేయాలని, రిటైరైన చేసిన సీనియర్ వర్క్ ఇన్‌స్పెక్టర్లను తిరిగివనిలో చేర్చుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘ ప్రతినిధి వర్గం పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కె. సేన్‌కు, డిప్యూటీ ఇంజనీరుకు విజ్ఞప్తిచేసింది.

గత మంగళవారంనాడు అధికారులను కలుసుకున్న ప్రతినిధివర్గంలో సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. లక్ష్మణదాసు, కార్యదర్శులు శ్రీ కె. కె. స్వామి, శ్రీ రాములు వున్నారు.

దీర్ఘకాలంగా అవరిష్కృతంగా వున్న కోర్కెలను పరిష్కరించవలసిందనివారు కోరారు. అవసరమైన చర్య తీసుకుంటా మని కార్యదర్శి హామీయిచ్చినట్టు తెలుస్తున్నది.

తపాలా సర్వీసుల పని మెరుగుదలకు చర్యలు

న్యూఢిల్లీ, ఆగస్టు 17 — దేశవ్యాప్తంగా తపాలా సర్వీసుల పని మెరుగు పరచడానికి తంతి, తపాలా శాఖ అనేక చర్యలు తీసుకుంటున్నది.

ప్రజలకు అందుబాటులో వుండడానికి వీలుగా తెరవడం వరి గంటల సంచి సాయంత్రం మూడు గంటల మధ్య తపాలా స్థానాలలో వుండవలసిందని దేశవ్యాప్తముగా అన్ని ముఖ్య తపాలా కార్యాలయాలలో పోస్టుమాస్టర్లను ఆదేశించినట్టు తంతి, తపాలా శాఖ సీనియర్ సభ్యుడు శ్రీ దాలిందర్ సింగ్ నేడు యు.ఎన్.ఐ. విలేకరికి ఇంటర్వ్యూలో తెలియజేశారు.

అన్ని పెద్ద పోస్టాఫీసులలోను 'గైడ్స్'ను నియమించడానికి బోర్డు నిర్ణయించింది.

కనీసం నాలుగు సంవత్సరాల వరకు క్లర్కులను ఇతర సెక్షన్‌లకు మార్చరు.

400 పట్టణాలలో పోస్టల్ స్టాంపులు, స్టేషనరీ ప్రయివేట్ ఏజెన్సీలద్వారాఅమ్మడం, దుకాణాలు, హోటళ్ళు, మందుల దుకాణాలలో వాటిని అమ్ముతారు.

ప్రభుత్వ ప్రెస్‌లో లేనిచోట్ల, జాతీయం చేసిన స్థానిక బ్యాంకులనుంచి ధనం తీసుకోడానికి పోస్టాఫీసులకు అనుమతిస్తారు.

శ్రీ సి. అచ్యుతమేనన్

తిరువేంద్రం, ఆగస్టు 18— విశ్రాంతి, వైద్య చికిత్సకోసం క్రిందటి నెలలో మాస్కో వెళ్ళిన కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమేనన్ ఆగస్టు 22 వ తేదీన ఇక్కడికి తిరిగి రానున్నట్టు రవాణా, విద్యుచ్ఛక్తికాలం మంత్రి శ్రీ ఎం. ఎస్. గోవిందన్‌నాయర్ నేడు తెలియజేశారు. ప్రస్తుత కార్యక్రమంప్రకారం శ్రీ మేనన్ ఆగస్టు 20 వ తేదీన ఢిల్లీ వచ్చి, అక్కడ ఒకరోజు వున్న తర్వాత తిరువేంద్రం చేరతారు.

రాష్ట్రంలో ప్రపంచం బ్యాంకి బృందం పర్యటన

ఏర్పాటుచేయడం ప్రభుత్వంతో సంప్రతింపులు

హైదరాబాద్, ఆగస్టు 17—ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రాంతాలలో పర్యటిస్తున్న ప్రపంచ బ్యాంకి నిపుణుల బృందం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతింపులకై వచ్చే వారం ఇక్కడకు వస్తున్నది.

అయకట్టు అభివృద్ధి పథకానికి 70 కోట్ల రూపాయల సహాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినట్టు నిన్న ఇక్కడ అధికార వర్గాలు పేర్కొన్నాయి.

చేపలు పట్టడానికి ప్రత్యేకంగా హార్బర్స్‌ను ఏర్పాటు చేసేందుకు 31 కోట్ల 40 లక్షల రూపాయల పథకం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో వుంది.

35 కోట్ల వ్యయంతో మార్కెట్ యార్డులు నెలకొల్పడానికి 37 కోట్ల వ్యయంతో గ్రామీణ ప్రాంతాలకు మంచి నీటిని సప్లయి చేయడానికి ప్రపంచం బ్యాంకికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని సంప్రదించడానికి పరిశీలనలో కలదనికూడా అధికార వర్గాలు పేర్కొన్నాయి.

ప్రపంచం బ్యాంకి అనుబంధ సంస్థ అయిన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ చేసిన 130 కోట్ల 40 లక్షల సహాయంతో రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులు పూర్తిగా మరికొన్నిటి నిర్మాణం వివిధ దశలలో వున్నాయి.

కొత్తగూడెం థర్మల్ స్టేషన్ ప్రథమ దశలోను, రాష్ట్ర వ్యవసాయ పరపతి సంస్థ, పోచారం ఇరిగేషన్ ప్రాజెక్టు దుర్గిణికి తరచు గురియయ్యే ప్రమాదంవున్న ప్రాంతాలఅభివృద్ధిలో గోదావరి బ్యారేజి నిర్మాణం ఆ పథకాలలో కొన్ని.

పంజాబ్ కాంగ్రెస్ ప్రముఖుల ఆస్తి వివరాలు

పి. సి. సి.కి అందజేత

చండ

ఈజిప్టుతో ఇజ్రాయెల్ ఒప్పందం జరిగినట్లే

తెహరాన్, ఆగస్టు 18— సినాయ్ గురించి ఈజిప్టు, ఇజ్రాయెల్ దేశాలు ఒప్పందానికి రావడానికి 70 శాతం అవకాశాలున్నట్టు, ప్రస్తుతం సంప్రతింపులు జరుపుతున్న ఇజ్రాయెలీ మంత్రివర్గం బృందంలోని సభ్యుడొకరు నిన్న ఇక్కడ చెప్పారు.

"మారివ్" అనే పత్రికకు ఆయన ఇంటర్వ్యూ ఇస్తూ, ఒప్పందానికి సంబంధించి రెండు అంశాలు స్పష్టం చేయవలసి వుందన్నారు.

అవి—ఈజిప్టు, ఇజ్రాయెల్ సైన్యాల మధ్యగల పరిశీలనా కేంద్రాలను నిర్వహించడానికి అమెరికా సాంకేతిక నిపుణులను ఎంతమందిని వుంచాలనేదిఒప్పందంలో వచాలు.

ఈ కేంద్రాలలో అమెరికన్ సాంకేతిక నిపుణులను వందల సంఖ్యలో వుంచాలని ఇజ్రాయెల్ అంటుండగా, ఈజిప్టు, అమెరికాలు ఆ సంఖ్య తక్కువ వుండాలంటున్నాయి.

వచ్చే బుధవారం అమెరికా విదేశాంగ మంత్రి డాక్టరు కిసింజరు ఇక్కడకు రానున్న సందర్భంగా తెహరాన్ పోలీసులు నిన్న ఉక్కు బారికేడ్లు నిర్మించడం ప్రారంభించారు.

ఇది ఇలా వుండగా సైనాయ్ లోని పెట్రోల్ గనుల వద్దనుంచి ఇజ్రాయెల్ ఎప్పుడు ఖాళీ చేసేది నిర్ణయించారని, ఒప్పందంలో ఈ అంశం కూడా చేర్చారని "మారివ్" పత్రిక తెలిపింది.

అక్కడి పెట్రోల్ గనులలో ఉత్పత్తిని త్వరితం చేశారని, ఇజ్రాయెల్ వెంటనే వైదొలగే సూచనలు లేనికూడా ఆ పత్రిక పేర్కొంది.

ఇజ్రాయెల్ ప్రకటన

ఈజిప్టులో కాత్కాలిక ఒప్పందం సమస్యను ఇజ్రాయెల్ మంత్రివర్గం నిన్న చర్చించింది. తర్వాత ఒక ప్రకటనచేస్తూ "ముఖ్యమైన అంశం" అవరిష్కృతంగానే వుండిపోయిందని తెలిపింది.

తిరిగి కిసింజర్ పశ్చిమ ఆసియా పర్యటన

వైట్‌కొలండో, ఆగస్టు 18—పశ్చిమాసియాపై సంప్రతింపులు పునరుద్ధరించే నిమిత్తం అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ వచ్చేబుధవారం మరల పశ్చిమాసియా వెళుతున్నారు.

ఇది ఇలా వుండగా, కాత్కాలిక ఒప్పందం కుదుర్చుకొనడంలో ఈజిప్టు, ఇజ్రాయెల్ విజయం సాధించగలవన్న ఆశాభావాన్ని అమెరికా ప్రెసిడెంట్ ఫోర్డ్ నిన్న వ్యక్తంచేశారు.

డాక్టరు కిసింజర్ తొలుత ఇజ్రాయెల్ వెళ్ళి, ఆ తర్వాత ఈజిప్టు ప్రెసిడెంట్‌తో చర్చల నిమిత్తం అలెగ్జాండ్రియా వెడతారు.

కింగ్ హుస్సేన్ సిరియా పర్యటన వాయిదా

అమ్మాన్, ఆగస్టు 18— అయిదు రోజుల అధికార పర్యటనపై నిన్న సిరియా వెళ్ళవలసిన జోర్డాన్‌రాజు హుస్సేన్ తన ప్రయాణాన్ని 24 గంటలు వాయిదా వేసుకున్నారు.

వాయిదాకు కారణాలు తెలియలేదు. అయితే ఆయన అస్వస్థులుగా వున్నట్టు టీకుట్ పత్రిక పేర్కొంది.

నాలుగు అరబ్ దేశాల ఉన్నత సైనికాధికారుల చర్చలు

కయిరో, ఆగస్టు 18— అరబ్ అయిదు దాల ఉత్పత్తి పరిశ్రమ నెలకొల్పడానికి సంబంధించి చర్చించే నిమిత్తం నాలుగు అరబ్‌దేశాల ఉన్నత సైనికాధికారులు నిన్న చర్చలు ప్రారంభించినట్టు కయిరో రేడియో తెలిపింది. ఈ చర్చలు మూడు రోజులు జరుగుతాయి.



ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవంనాడు త్రివిధ బలాల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న ప్రధాని ఇందిరా గాంధి

'విద్యాసంస్థలలో అసమర్థత, అవిధేయతలకు తావులేదు'

విద్యామంత్రి శ్రీ కృష్ణారావు హెచ్చరిక

('ఆంధ్రజ్యోతి' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18—విద్యాసమస్యపై దేవాలయాలు, ధార్మికత పొదులను తయారుచేసే కేంద్రాలు అయిన విద్యాసంస్థలలో అసమర్థులయిన అధ్యాపకులు, క్రమశిక్షణ పాటించనట్టి విద్యార్థులకు చోటులేదని విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు నేడిక్కడ ఉద్ఘాటించారు.

రాష్ట్రంఅంతటా జరిగే ఈ సంవత్సరానికి విద్యాకార్యక్రమం ప్రకారం ఇక్కడజిల్లా స్థాయి సదస్సుకు విద్యాశాఖమంత్రి అధ్యక్షత వహిస్తూ, విద్యాసంస్థలలో క్రమశిక్షణ పెంపొందించడానికి, విధి నిర్వహణవల్ల శ్రద్ధను అలవరచడానికి అధ్యాపకులకు, విద్యార్థులకు, విద్యాసంస్థలకు పెక్కు సూచనలు చేశారు.

శాసనసభ్యుల ద్వారా తన మీదగాని, విద్యాశాఖ అధికారుల మీదగాని ఒత్తిడి తీసుకురావాలని యత్నించే అధ్యాపకులపని జరుగకపోగా ఉద్యోగాల నుంచి వారిని తాత్కాలికంగా తొలగించడం మాత్రమే జరుగుతుందని మంత్రి హెచ్చరించారు.

మంచి పౌరులుగా విద్యార్థులను తయారుచేయడానికి వీలుగా ప్రతి విద్యార్థి అటలు, ఎన్.సి.సి.; ఎన్.ఎస్.ఎస్. వైజ్ఞానిక కార్యక్రమాలలో పాల్గొనే ఏర్పాటుచేసి అట్టి విద్యార్థులకు అదనపు కార్యకలాపాలకుగాను 30 శాతం మార్కులు ఇచ్చే కొత్త పద్ధతిని మంత్రి సూచించారు.

అధ్యాపకులు కూడా యూనిఫారమ్‌లు ధరిస్తే బాగుంటుందని, ఒక్కొక్కసారి ఒక అధ్యాపకుడ్ని చూచి విద్యార్థి అనుకొనడం, ఒక విద్యార్థిని చూచి అధ్యాపకుడని అనుకొనడం తనకు ఆశ్చర్యం కలిగించిందని విద్యాశాఖ మంత్రి అన్నారు. విద్యార్థులకు శుభ్రతను అలవరచడానికి అవసరం అయితే అధ్యాపకులే తరగతి గదులను శుభ్రం చేయడం అవసరం అని మంత్రి సూచించారు.

జీవితావసరాలకుకాక విద్యాబోధనకే ప్రాముఖ్యం ఇచ్చే ఉపాధ్యాయులను సముచితరీతిన సత్కరించడం జరుగుతుందని మంత్రి ప్రకటించారు.

నగరంలోని పాఠశాలలలో నెలనెలా వేతనాలు తీసుకునే ఉపాధ్యాయులు మాత్రమే వుండి, విద్యార్థులులేని పాఠశాలలు ఎన్ని వున్నాయో ఒక వారం రోజులలో తనకు నివేదించవలసిందిగా పాఠశాలల ఇన్‌స్పెక్టర్లను మంత్రి కోరారు. విద్యా సంస్థలకే 800 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారని, ఆ బడ్జెటుకు తగిన ఫలితం మాత్రం కనిపించడం లేదని విద్యాశాఖ మంత్రి పేర్కొన్నారు.

విద్యా బోధనకు అంకితం కావలసిందిగా ఉపాధ్యాయులకు మంత్రి సలహా చెప్పారు.

అంతకు ముందు విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్.వి. రాజగోపాల్ ప్రసంగిస్తూ విద్యా బోధన పద్ధతులను మెరుగు పరచవలసిందిగా ఉపాధ్యాయులను కోరారు.

పశ్చిమ బెంగాల్ విద్యాశాఖ మంత్రి శ్రీ మృత్యుంజయ్ బెనర్జీ సదస్సును ప్రారంభిస్తూ ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు.

పదవ తరగతి వరకు విద్యార్థులను తప్పించరని వచ్చతి విషయంలో ఆంధ్రప్రదేశ్‌ను తాను తమ రాష్ట్రంలో అనుసరించాలనుకొంటున్నానని పశ్చిమబెంగాల్ విద్యాశాఖమంత్రి అన్నారు. మన విద్యా వ్యవస్థను "కుంభకర్ణుని"లో ఆయన పోల్చారు. మారుతున్న కాలంలో పాటు ఉపాధ్యాయులు కూడా మారి తమ వృత్తికి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అధికార భాషా కమిషన్ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ప్రసంగిస్తూ విద్యార్థులకు విద్యను విదేశభాషలో కాక సొంత మాతృభాషలోనే బోధించాలని, ప్రాథమిక విద్యాబోధన గురించి ఇలోధిక శ్రద్ధ అవసరం అని, మన జనాభాలో 70 శాతం విద్యరాని వారు కనుక వయోజన విద్యకు చారిసంత డబ్బు వేయించాలని అన్నారు.

లిబియాలో విఫలమైన సైనికకుట్ర

ఈజిప్టు పత్రిక వెల్లడి

కయిరో, ఆగస్టు 18— లిబియా నాయకుడు మహ్మద్ గడాఫీకి వ్యతిరేకంగా జరిగిన విఫలమైన కుట్ర సందర్భంగా 11 మంది సభ్యులుగల విప్లవ పాలకమండలిలోని ఒక సభ్యునికి గాయాలు తగిలాయి. మరొకరు ట్యునీషియా పారిపోయారు. ఈజిప్టు పత్రికలు నిన్న ఈ విషయం తెలిపాయి.

గత నెల రోజులలో కర్నల్ గడాఫీకి వ్యతిరేకంగా జరిగిన కుట్రల గురించి ఈజిప్టు పత్రికలు ప్రచురించడం ఇదే నాల్గవ సర్యాయం.

సినాయ్ విషయంలో ఇజ్రాయెల్‌తో ఈజిప్టు ఏ కొత్త ఒప్పందానైనా లిబియా వ్యతిరేకించడంవల్ల ఉభయ దేశాల మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

ట్యునీషియాలో ఆశ్రయం కోరిన లిబియా విప్లవ మండలి సభ్యుడు ఒపర్ ఎల్ మిహిషి అని అల్ అహ్రామ్ పత్రిక వ్రాసింది. గాయపడిన సభ్యుని పేరు జషీర్ హుదదీ అని, అతనితో సహా 30 మంది అధికారులు అరెస్టయ్యారని కూడా పత్రిక తెలిపింది.

రాష్ట్ర అర్థిక, రెవన్యూ మంత్రుల ఢిల్లీ ప్రయాణం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 18— సాధ్యమైనంత త్వరగా భూకమతాల పరిమితి చట్టాలను రాష్ట్రప్రభుత్వాలు అమలు పరచడంలో ఎదుర్కొంటున్న చిక్కులను పరిశీలించడానికి ఎ.ఐ.సి.సి ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనే నిమిత్తం రాష్ట్ర ఆర్థికమంత్రి నిన్న ఇక్కడ నుంచి ఢిల్లీ వెళ్లారు.

రెవిన్యూ మంత్రి సాయంత్రంవెళ్లగా ఆర్థిక మంత్రి ఉదయం బయలుదేరి వెళ్ళారు.

మహిళల నిర్వహణలో సూపర్‌బజార్

విజయనగరంలో త్వరలో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఆగస్టు 18— మహిళల ఆధ్వర్యంలో నిర్వహింపబడే ఒక మినీ సూపర్‌బజార్ త్వరలో ఇక్కడ ప్రారంభమవుతుందని అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ వి. పి. జవహరి సతీమణి శ్రీమతి రంజన జవహరి గత 16న ఇక్కడ పెంటపాటి చెక్కోరియాన్ని ప్రారంభిస్తూ తెలియజేశారు.

ఇక్కడ జరిగిన మహిళలకు ఉద్దేశించిన జౌళి వస్త్రాల ప్రదర్శనశాల ప్రారంభోత్సవానికి శ్రీమతి ఇ. రాజేశ్వరి అధ్యక్షత వహించారు. సభలో శ్రీమతి రంజన జవహరి ఇంకా మాట్లాడుతూ బియ్యం, వంటసామానులు, పప్పులు వస్త్రాలలో సహా తదితర జీవితావసర వస్తువులను లాభనష్టాలతో నిమిత్తంలేని పద్ధతిపై వినియోగదార్లకు సప్లై చేయడానికి ఈ సూపర్ బజార్‌కు అనుమతి ఇవ్వడం జరుగుతుందని వినియోగదార్లలో పురుషులకు వారికి కావలసిన వస్తువులు దీనిలో ఖరీదు చేయడానికి వీలు కల్పించడం జరుగుతుందని చెప్పారు.

తొలుత శ్రీమతి బి. కమలావతి సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీమతి పి. సత్యవతి వందన సమర్పణ చేశారు.

హైదరాబాద్‌లోని రెయిన్ బజార్ సూపర్‌బజారుకు స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రారంభోత్సవం చేసిన తరువాత దానిలో పనిచేసే వర్గ స్త్రీలతో ముచ్చటిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి లక్ష్మీదేవి

పారిశ్రామికీకరణ పట్ల రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ

మంత్రి శ్రీ బసిరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18— సత్వర పారిశ్రామికీకరణకు రాష్ట్రంలో ప్రస్కుటంగావున్న సహజ వనరులను వినియోగించుకోవాలని, తదనుగుణంగా కొత్త పరిశ్రమలకు రాయితీలు, సౌకర్యాలు, ఇతర ప్రోత్సాహాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి ఇటీవల ఇక్కడ అన్నారు.

రాజేంద్రనగర్‌లోని సహకార శిక్షణ కళాశాలలో, పారిశ్రామిక సహకార సంస్థల నిర్వహణ పద్ధతులలో నిరుద్యోగులయిన యువకులకు ఆరు నెలల శిక్షణ పూర్తి అయిన సందర్భంగా చేసిన వీడ్కోలు ప్రసంగంలో మంత్రి పైన పేర్కొన్నట్లు అన్నారు.

పరిశ్రమల శాఖ, బ్యాంకులు, పారిశ్రామిక సహకార సంస్థలకు పెక్కు సహాయాలను అందజేస్తున్నాయని, ఇక్కడ శిక్షణ పొందిన నిరుద్యోగ యువకులలో ఇతరత్రా ఉద్యోగాలు దొరకని కొందరయినా అవకాశాలను, ప్రోత్సాహాలను ఉపయోగించుకొని, ఇంకా ఎక్కువ పరిశ్రమలను నెలకొల్పాలని మంత్రి సలహా చెప్పారు.

సహకార సంఘాలు, సూపర్‌బజార్లు, పారిశ్రామిక సహకార సంస్థలలో నిధులు కాలలో తమకు ప్రాముఖ్యం యివ్వాలని అభ్యర్థులు చేసిన అభ్యర్థనను పరిశీలిస్తానని మంత్రి వాగ్దానంచేశారు.

హైదరాబాద్ జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ వి.ఎ. భోజారెడ్డి సభకు అధ్యక్షత వహిస్తూ, శిక్షణ పొందిన వారిని చూస్తుంటే రాష్ట్రంలోని సహకార సంస్థలలో నిలుమించాలనే నిబంధనలను ఇచ్చితంగా అమలు జరపవలసిందిగా కోరారు.

సహకార శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ సి కోడియా మంత్రికి స్వాగతం చెబుతూ, రాష్ట్రం అంతటా పెక్కు పారిశ్రామిక సహకార సంస్థలను నెలకొల్పడానికి శాయశక్తుల యత్నాలు జరుగుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని సహకార సంస్థలకు చూస్తుంటేగాక ఒక దాదాపు రాష్ట్రాలన్నింటికి ఈ కళాశాల ఉపయోగపడుతున్నదని, ఇంతవరకు 100 మంది ఇక్కడ శిక్షణ పొందారని అయన వివరించారు.

కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ శంకరన్ వందనసమర్పణ చేశారు.

స్త్రీలను వేధించిన ఘుగ్గురు విద్యార్థులకు జరిమానాలు

విశాఖపట్నం, ఆగస్టు 18— టౌన్ పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్లు ఇటీవల ఇక్కడ ఘుగ్గురు విద్యార్థులను స్త్రీలను వేధిస్తున్నారన్న ఆరోపణపై అరెస్టుచేసి వారిని అయిదవ అదనపు జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో వారికి మేజిస్ట్రేట్ విడివిడిగా 50 రూపాయల చొప్పున జరిమానాలు విధించారు.

అదాయంపన్ను అధికారులుత్రిచూరు, కోజికోడ్‌లలోని రెండు కంపెనీలనుంచి అయిదున్నర లక్షల రూపాయల మేరకు నగదును జప్తుచేసినట్టు కొచ్చిన్ వార్త.

అంగోలాలో కల్లోలం

భిన్న విమోచన వర్గాల మధ్య భయంకరమైన పోరాటం జరుగుతున్నదట

లువాండా, ఆగస్టు 18— అంగోలాలో వివిధ ప్రాంతాలలో జాతీయవాద సంస్థల మధ్య అంతర్యుద్ధం పెద్ద ఎత్తున జరుగుతున్నట్టు వార్తలు అందుతున్నాయి. తమను తీసుకుపోవడానికి నౌకలు పంపవలసిందిగా వేలాది మంది పోర్చుగీస్ జాతీయులు విజ్ఞప్తి చేశారు.

అంగోలాలోని దక్షిణ, అగ్నేయ ప్రాంతాలలో జాతాగా ఘర్షణలు జరుగుతున్నట్టు రేడియో లువాండా ద్వారా పోర్చుగీస్ హైకమిషన్ నిన్న రాత్రి ప్రకటించింది.

లోబిటో రేవును జాంబియా రాగితీసుకుపోయే ప్రధాన రైలుమార్గంలో టుసోలో ఎం. పి. ఎల్. ఏను ఎఫ్. ఎన్. ఎల్. ఏకు మధ్య యుద్ధం జరుగుతున్నట్టు పోర్చుగీస్ హైకమిషన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

లోబిటో రేవు పట్టణంలో ఎఫ్. ఎన్. ఎల్. ఎ. యూనిటా దళాలు ఎం. పి. ఎల్. ఏకు లొంగిపోయాయి. అయితే ఆ రెండు సంస్థల దళాలు పట్టణం లోనికి ప్రవేశించాయి. పరిస్థితి ఉద్రిక్తంగా వుందని ఆయన అన్నారు.

ఎం. పి. ఎల్. ఎ. ఆధీనంలో లోబిటో రేవు పట్టణం

రెండు విమోచనోద్యమ సంస్థలలో గతవారం యుద్ధంచేసిన అనంతరం ఎం. పి. ఎల్. ఎ. నిన్న అంగోలాలోని పెద్ద రేవు పట్టణం లోబిటోను స్వాధీనం చేసుకుంది.

పట్టణంపై ఆధిపత్యంకోసం జరిగిన యుద్ధంలో మూడు విమోచన సంస్థలు భారీఆయుధాలు, ఇతర పెద్ద ఆయుధాలు వినియోగించాయి.

పోర్చుగీస్ పైలట్‌లో సాయుధ ఘర్షణలు

జకార్తా, ఆగస్టు 18— పోర్చుగీస్ పైలట్‌లో నేడు ఇండోనేషియాతో సమైక్యతను కోరేవారు, ప్రో-ఇండోనేషియా సంస్థ అనుయాయులమధ్య సాయుధ ఘర్షణలు ప్రారంభమయ్యాయి.

తూర్పు పైలట్‌లోని ప్రధాన పట్టణాలలో పరిస్థితి ప్రశాంతంగావుందని, అయితే కొండ ప్రాంతాలలో ఘర్షణలు జరుగుతున్నాయని రాయిటర్, కాన్‌టెంపరరీ లండుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

గుదిమళ్ళ గ్రామ పంచాయతీ

ఖమ్మం, ఆగస్టు 18— ఖమ్మం పంచాయతీ సమితిలోని గుదిమళ్ళ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా శ్రీ పేరం యు తయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వార్డుపై సర్పంచ్‌పై అవిశ్వాసతీర్మానాన్ని ఆమోదించినకారణంగా ఈ ఎన్నిక జరిగింది.

దేశంలో కల్లోల నివారణకు చర్య

ఆత్యయిక స్థితిపై ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18— "అర్థిక" రాజకీయ ప్రతిష్టంభనకు దోహతనే ప్రమాదకరమయిన పౌర కల్లోలాలను నిరోధించడానికే ఆత్యయిక పరిస్థితిని ప్రకటించవలసివచ్చిందని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి స్పష్టం చేశారు.

ఇంతవరకు పక్ష పత్రికగా వెలువడుతున్న "రాయ్ జోర్ బులేటిన్"ని వార పత్రికకు మార్చారు. ప్రారంభ సంచికకు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ శరత్‌చంద్ర సిన్హా ద్వారా పంపిన సందేశంలో "మన జీవనాన్ని ప్రజలలో అధికారులు బాగా పరిశీలిస్తున్నారని తెలియనాడే" కనిపిస్తున్నాయని కొన్ని రాజకీయ గ్రూపులు తప్పుపట్టడానికి సిద్ధపడి, ప్రతిపక్షపక్షాలు, ఉద్యమకర్తలు ప్రారంభించాయని శ్రీమతి గాంధి వివరించారు.

కదిలిన 28 సంవత్సరాలలో రాజకీయ, ఆర్థిక, శాస్త్రవైజ్ఞానిక రంగాలలో మనం సాధించిన విజయాలు అద్భుతమయినవని శ్రీమతి గాంధి పేర్కొన్నారు. అయితే పాత సమస్యలయిన దారిద్ర్యం, అసమానత అలాగే ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి అవసరమయిన సామర్థ్యాన్ని ఇవ్వమని దేవుణ్ణి ప్రార్థించుకొన్నామని సందేశంలో అమె వివరించారు.

అయితే ఆదే కాలంలో మన పద్ధతులలో గల స్వేచ్ఛను తమకు అనుకూలంగా వుపయోగించుకొని, మన జాతీయత ప్రాతిపదికనే ఎదుపెట్టాలని చాలా రాజకీయ గ్రూపులు ప్రయత్నించాయని, సోషలిస్టు కార్యక్రమాలకు అవరోధాలు కల్పించాలని వాదయత్నించారని ప్రధాన మంత్రి వివరించారు.

ఆత్యయిక పరిస్థితిలో ప్రభుత్వంచాలా అధికారాలను స్వీకరించిందని అంటున్నారని ఈ అధికారాలు ప్రజాసేవకేనని గ్రహించాలని శ్రీమతి గాంధి స్పష్టం చేశారు.

ప్రజలే యజమానులు. ప్రజలే నిర్మాతలు. ప్రజలకు సేవే వారు చేశారని శ్రీమతి గాంధి అన్నారు.

పోవ తప్పించే వారెవరూ లేకపోతే, సుస్థిరమయిన లక్ష్యంలో పని చేయగల స్థితిలో ప్రజలు ఇప్పుడు వున్నారని అమె ఆశపడం చేశారు.

ప్రభుత్వం ఏదు సాధించగలిగినా, అదంతా ప్రజలు పాల్గొనడం ద్వారా మాత్రమేనని ప్రధాన మంత్రి అన్నారు.

అజోర్స్ దీవిలో రైతులచే కమ్యూనిస్టుల ఆఫీసు దగ్ధం

అంగ్రాడోహిరోయిస్మో (అజోర్స్), ఆగస్టు 18— అట్లాంటిక్ సముద్రంలో గల అజోర్స్‌దీవిలోని హిరోయిస్మో పట్టణంలో నాలుగువేలమంది అగ్రహోదేశపడినైన రైతులు కమ్యూనిస్టుపార్టీ కార్యాలయాన్ని నేటి తెల్లవారుజామున దగ్ధం చేశారు.

తగులబడిపోతున్న భవనం నుంచి పారిపోవడానికి ముందు కమ్యూనిస్టులు కాల్పులు జరపగా అగ్రహపు రైతులు గాయపడ్డారు.

నిన్నరాత్రి బాగా ప్రొద్దుపోయిన తరువాత ప్రదర్శకులు కమ్యూనిస్టు వ్యతిరేక ప్రదర్శనలు జరిపిన అనంతరం పెట్రోల్ బాంబులతో పార్టీ కార్యాలయానికి నిప్పు పెట్టారు.

భవనాన్ని ఆర్పడానికి అగ్నిమాపక దళం రాకుండా నిరోధించేందుకు రోడ్లకు అడ్డంగా ట్రాక్టర్లను పుంచారు.

30 మంది కమ్యూనిస్టులు కాల్పులు జరిపారు. పార్టీ కార్యాలయాన్ని రాళ్లు కొనేందుకు ప్రయత్నించారు. అయితే మంటలు అదుపు తప్పకుండా భవనం కప్పు నుంచి దొడ్డిదారి నుంచి పారిపోయారు.

లిస్బన్‌కుపోయే మొదటి విమానంలో ఘుగ్గురు కమ్యూనిస్టు నాయకులను సంపాదించి, తమ స్థావిక సిహాకార పట్టణాలు నుంచి కమ్యూనిస్టులను పంపించాలని సుమారు పదివేలమంది రైతులు పట్టణ వీధులలో ప్రదర్శనలు జరిపిన అనంతరం హింసాకాండ ప్రారంభమైంది.

అజోర్స్‌లో కడచిన ఏప్రిల్‌లో జనరల్ ఎన్నికలు పట్టినప్పుడు కమ్యూనిస్టుపార్టీ సంపాదించిన మెజారిటీ మాత్రమే లభించాయి.

ఇండియాలో అభివృద్ధి నిరోధక శక్తుల కుట్రలను పరాజయం

మాస్కో, ఆగస్టు 18— దేశంలోని, విదేశాలలోని ప్రగతి నిరోధక శక్తులవల్ల ఏర్పడిన ప్రమాదాన్ని ఇండియా త్రిప్పికొడుతున్న తీరుపట్ల సోవియెట్ రష్యా మెచ్చి తన సంతృప్తిని వ్యక్తంచేసింది.

సోవియెట్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు భారతదేశంలోని సంఘటనలు ప్రస్తావించి ప్రభుత్వం గైకొంటున్న కర్యల పట్ల హర్షాన్ని ప్రకటించారు. బహిరంగంగా సోవియట్ ప్రభుత్వ ప్రతినిధి ఇండియాలోని సంఘటనలను ప్రస్తావించడం ఇదే మొదటిసారి.

రాష్ట్ర వ్యవసాయోత్పత్తుల ధరల కమిషనరు నియామకానికై సిఫారసు

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

హైదరాబాద్, 18 — వ్యవసాయోత్పత్తులపై అయ్యే ఖర్చులను పరిశీలించడానికి వాటి మద్దతు ధరలను నిర్ణయించడంలో కేంద్ర వ్యవసాయోత్పత్తుల కమిషనరు సహాయపడడానికి రాష్ట్ర వ్యవసాయోత్పత్తుల కమిషనరు నియమించవలసిందిగా ప్రభుత్వానికి ప్రదేశ్ ఆర్థిక మండలి సిఫారసు జేసింది.

శ్రీ పి.వి.రాజు అధ్యక్షతన ఈమండలి సమావేశం మొన్న జరిగింది. బ్యాంకులు చేయవలసిన కొత్త పనులను పరిశీలించి, భారత ప్రభుత్వానికి తగు సిఫారసులు చేయడానికి ఉపయోగపడే కర్యలు తీసుకోవలసిందిగాను, వ్రతి, వేరుసెనగ పంటి వాటిని కర్షకులు విరవ చేయడానికి గిడ్డంగులను ఏర్పాటు చేయడం ద్వారా, వ్యాపారస్థులకు కాక కర్షకులకే నేరుగా అడ్వాన్సులు ఇవ్వవలసిందిగాకూడా తమ మండలి ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

వర్గీకృత ప్రకటనలు

ప్ర క ట న

V. B. C. డిపాజిట్ స్కీమ్ వారి ఆగస్టు నెల డ్రా ఫలితాలు: 1976, 1982, 0681, 2086, 2168.
ఇట్లు : విజయవాడ బాటిలింగ్ కంపెనీ.

వి వా హ ము లు

అధునాతన సనాతన వర్ణాంతర కులాంతర మతాంతర సాంఘిక, సాంస్కృతిక వివాహములు కావలసిన యువతీ యువకులు, చెయ్యాల్సిన పెద్దలు మాసంస్థలో సభ్యులుగా చేరండి. వివరములకు : Marriage Links, Patamata, Vijayawada-6. Phone : 86-358

కందుకూరు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

ప్రకాశం జిల్లా కందుకూరు గ్రామ పంచాయతీలో ఈ దిగువ తెల్పిన పనులు చేయుటకుగాను సీల్డు చేయబడిన టెండర్లు, కందుకూరు గ్రామ పంచాయతీ ఆఫీసులో తే 27-8-75 దీ సాయంత్రం 4-00 గంటలవరకు స్వీకరింపబడి అదే దినమున 4-30 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరుదారుడు ఈ గ్రామ పంచాయతీలో రిజిష్టర్డు కంట్రాక్టు దారుడై యుండవలయును. టెండరుతోపాటు ధరావత్తు చెల్లించిన రశీదు జత చేయవలయును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	కట్టవలసిన ధరావత్తు
1.	తూర్పు సాలెపాలెం నుండి, చూలపల్లి వరకు గ్రావెలు రోడ్డు రిపేరు చేయుట	2400	120
2.	దాకలిగుంట రిపేరు చేయుట	4000	200
3.	ఏనాదికాలనీ నుండి పశువుల హాస్పటల్ వరకు రోడ్డు చేయుట	4990	250
4.	4వ వార్డు ఏనాదిపాళెం కక్కనూను రిమోడలింగ్ చేయుట	2000	100
5.	ముత్తరాజుపాళెం మంచినీటి బావికి ప్లాటుఫారం నిర్మించుట	1500	75
6.	4వ వార్డు ఏనాదిపాళెం మంచినీటి బావికి ప్లాటు ఫారం నిర్మించుట.	2400	120
7.	గుండం కట్టపద్ద లెట్రిన్‌ను రిపేర్లు చేయుట	1600	80
8.	బందెలదొడ్డిలో షెడ్డు నిర్మించుట మరియు ప్రహరీ గోడకు గేటు బిగించుట	2550	130
9.	బందెలదొడ్డి వీధి రిపేరుచేయుట	3200	160
10.	కూరగాయల మార్కెట్ షెడ్డు రిపేరు చేయుట	3400	170
11.	కాళిదాసువారి వీధి నుండి పామూరు రోడ్డులోకల కల్వర్టు వరకు వీధిని రిపేరుచేయుట. (పోస్టాఫీసుకు సమీపమున కలదు)	1000	50
12.	మార్కెట్ రూముల ముందు A. C. షీట్లతో వరండా వేయుట.	4990	250
13.	తూర్పు పంగలిపాళెం లెట్రిన్‌ను రీమోడలింగ్ చేయుట	3560	180

(సం) డి. వెంకటేశ్వర్లు,
కార్యనిర్వహణాధికారి
కందుకూరు గ్రామ పంచాయతీ

గ్రామ పంచాయతీ కార్యాలయము, పుసిర

టెండరు నోటీసు

నెం. A 1/541/75 తే. 12-8-1975

పుసిర గ్రామ పంచాయతీకి ఈ క్రింది షెడ్యూలులో వివరించిన వానిని సప్లైచేయుటకుగాను గ్రామపంచాయతీ కార్యనిర్వహణాధికారిగారికి తే 25-8-1975వ తేదీ సాయంత్రము గం. 3-00ల వరకు సీలుచేసిన టెండర్లు స్వీకరింపబడును. అదే రోజు సాయంత్రము గం. 4-00లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరుదారులు చేయువారు తమ టెండరులో సప్లయి చేయవల్సినవానిని గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద నెరవేరే చేయు పద్ధతిపై తమ రేటును తగ్గించవలయును. టెండరు ఫారములు కార్యాలయము పనిచేయు వేళలలో పొందవచ్చును. డిపాజిటు చెల్లించబడిన టెండర్లు పరిశీలింపబడవు. మిగతా వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

క్ర. నెం.	సప్లయి చేయవలసిన వాని వివరము	కావల్సిన వాని సంఖ్య	చెల్లించవలసిన డిపాజిట్	టెండరు ఫారము వెల	సప్లయి చేయవల్సిన కాలము
			రు.	రు.పై	టెండరు ఆమోదించబడిన వారం రోజులలోగా
1.	కొయ్యబీరువా (6')	(1)	50-00	5-20	
2.	కొయ్యపంచములు స్పాండ్ పరుపు మరియు దిండుతో సహా (సింగిల్ కాట్)	(3)	50-00	5-20	-డిటో-
3.	కొయ్యతో చేయబడినకుర్చీలు	(15)	100-00	5-20	-డిటో-
4.	సోఫా (హాండిల్సుతో)	(1)	15-00	5-20	-డిటో-
5.	కొయ్య టేబుల్సు గుడ్డతోసహా (4' 6" × 3' × 2' 6")	(1)	15-00	5-20	-డిటో-
6.	కొయ్యటేబుల్సు గుడ్డలోసహా	(4)	50-00	5-20	-డిటో-
7.	ప

గుంటూరు జిల్లాలో త్వరలో పెక్కు పరిశ్రమల స్థాపన

స్వాతంత్ర్య దినోత్సవసభలో కలెక్టర్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఆగస్టు 18— గుంటూరు జిల్లాలో 30 కోట్ల రూపాయల పెట్టుబడితో పెద్ద ఫ్యాక్టరీ, గురజాలవద్ద నాగార్జున కోపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీ, పత్తెనపల్లివద్ద కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు త్వరలో నెలకొనగలవని జిల్లాకలెక్టర్ శ్రీ చంద్రయ్య చెప్పారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో మొన్న ఉదయం పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తూ అయన జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు.

జిల్లాలో 90 వేల టన్నుల లెవి ధాన్యాన్ని సేకరించాలన్న లక్ష్యాన్ని సాధించడంలో తోడ్పడినందుకు శ్రీ చంద్రయ్య రైతులను అభినందించారు.

గుంటూరు రెడ్‌క్రాస్ సొసైటీసర్వీసు లకు వచ్చిన షీల్డును జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి కాపాద హెచ్.రాపుటకలెక్టర్ శ్రీ చంద్రయ్య బహూకరించారు.

కోకా సాంక్రతికి సెర్టిఫికెటు, ప్రభుత్వ ఆస్పత్రిలోని కార్డియాలజీ యూనిట్‌కు చెందిన స్టాఫ్ నర్సు మేరి యూరోట్‌కు నర్సింగ్ సర్టిఫికెటు, జిల్లాలో ఉత్తమ ఆస్పత్రిగా ఎన్నికైన రేపల్లె ఆస్పత్రికి ఒక కప్ కలెక్టర్ బహూకరించారు.

నరసరావుపేట రిజా గిరిజన కోపరేటివ్ సొసైటీకి పది రిక్షాలు కూడా అందజేశారు. స్వాతంత్ర్యసమరయోధులకు మెమెంటోలు, నాలు వందల మందికి వృద్ధాప్య పెన్షన్ సర్టిఫికెట్లను కూడా కలెక్టరు అందజేశారు.

అగ్రవర్ణాల అత్యాచారాలకు గురియై మరణించిన పెదరాపూరుకు చెందిన ప్రభుదాసు భార్యకు రెండు వేల రూపాయలు, పొలం దున్నుతుండగా మరణించిన ఇంటూరు చంతాదాసు భార్యకు 500రూపాయలు జిల్లా కలెక్టర్ అందజేశారు.

అంగవైకల్యం గల అంచెల నాగులు (విజయపట్నం).సి.వి.తె. రావు (తెనాలి) గార్లకు చెరి అయిదు వేలు నగదు కూడా శ్రీ చంద్రయ్య ఇచ్చారు.

జిల్లా వెటర్నరీ ఆఫీసర్ శ్రీ టి. వి. కామేశ్వరరావు, డి. ఎం. ఓ. శ్రీ కె. రాపుపులు, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జి. పార్థసారథి, గుంటూరు మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ శ్రీ జి. నారయ్య తమతమ కార్యాలయాలలో జాతీయ పతాకాలను ఎగుర వేశారు. రమ్యుబోరియల్ కాలేజీలో శ్రీ సి. వి. ఎస్. ధన్. శారదనికేతనలో శ్రీమతి పి. వసంతకుమారి జాతీయ పతాకాలను ఎగురవేశారు.

కట్టుమిషన్ విద్యార్థినులకు స్కాలర్‌షిప్స్

కట్టుమిషన్ విద్యార్థినులకు లయన్స్ క్లబ్ తరఫున స్కాలర్‌షిప్‌లను శారదా నికేతన్ ప్రిన్సిపాల్ శ్రీమతి పి. వసంత కుమారి అల్లీనగరువద్ద బహూకరించారు.

రామాలయం చౌక్రా సమీపంలో లయన్స్ ఉచిత పోలియోక్లినిక్‌కు డాక్టరు ఎన్. సుభద్రాదేవి ప్రారంభోత్సవం చేశారు.

లయన్స్ లేడీ ప్రీ కట్టుమిషన్ స్కూలుకు డాక్టర్ ఆర్. వి. సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు. ఈ ఉత్సవాలకు లయన్స్, లయన్స్ లేడీస్, లియోక్లబ్బులు సంయుక్తంగా ఏర్పాటుచేశాయి.

శ్రీ బాలకోటయ్యకు సర్దార్ బిరుదు

స్వాతంత్ర్యసమరయోధుడు శ్రీ ఎస్. బాలకోటయ్యకు ద్రాడీపేటలో జరిగిన ఒక సభలో "సర్దార్" బిరుదు ప్రదానం చేశారు.

ఈ సభకు శ్రీ చేబ్రోలు హనుమయ్య అధ్యక్షత వహించగా, శ్రీ సి. వి. ఎస్. ధన్ ప్రారంభోత్సవం చేశారు. శ్రీ కన్నెగంటి సూర్యనారాయణ శ్రీ బాలకోటయ్యకు సర్దార్ బిరుదు ప్రదానం చేశారు.

సభలో శ్రీయుతులు పి. రామచంద్రరావు, కె. బసివిరెడ్డి, బి. విద్యుద్యోత్తి. పి. కృష్ణమూర్తి, పి. రాజగోపాలాచారి, బి. సత్యనారాయణరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

భారతీయ విద్యాభవన్ కేంద్రంలో ఆ కేంద్రం కార్యదర్శి శ్రీ పోలూరు వెంకటేశ్వరరావు జాతీయ పతాకం ఎగుర వేశారు.

కలెక్టర్ బంగళాలో సాంస్కృతికోత్సవం

15వతేదీరాత్రి కలెక్టర్ బంగళాలోసాంస్కృతికోత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలు పట్టణంలోని ప్రముఖులను కలెక్టర్ ఆహ్వానించారు. ఈ ఉత్సవంలో పిల్లలోని పెక్కు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శనలు ఇచ్చారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సతీమణి శ్రీమతి వేదవల్లి భక్తిగీతాలను ఆలాపించారు.

ఒంగోలు

ఒంగోలు, ఆగస్టు 18— ప్రకాశం జిల్లా కలెక్టర్ ఇన్‌చార్జి శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ మొన్నఇక్కడ పోలీసు పెరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి. పోలీసులు మెడలైనవారు విన్యాసాలు జరిపి సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.

తరువాత జిల్లా కలెక్టర్స్ ఎలెవెన్, పోలీసు సూపరింటెండెంటు ఎలెవెన్ మధ్య జరిగిన ఫుట్‌బాల్ క్రీడా పోటీలను మెచ్చుకుంటూ ప్రజలకు తెలియచేశారు. తొలుత కలెక్టరు పి. ఎ. శ్రీ పి. అప్పన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ బి. వీరయ్య మునిసిపల్ ఆఫీసు ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ప్రతిష్ఠించారు. ఒంగోలు పట్టణంలోని వివిధ విద్యా సంస్థలలో జాతీయ పతాకాల ఆవిష్కరణజరిగింది.

ఖమ్మం

ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ పి.వి.ఆర్. కె. ప్రసాద్ మొన్న ఉదయం ఇక్కడి పోలీసు పెరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ప్రతిష్ఠించి, 29 మంది పోలీసు అధికారులకు, పోలీసు ఉద్యోగులకు రికార్డులను అందచేశారు. కొత్తగూడెం అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి.వి.ఎస్. రాజు, కొత్తగూడెం పోలీసు అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ సి. కె. రావు, బయ్యారం పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఎం.ఎ. బలీలు ఈ రికార్డులు స్వీకరించినవారిలో వున్నారు. జిల్లా కలెక్టరు జిల్లాలోని 59 మంది స్వాతంత్ర్యయోధులకు తామ్ర పత్రాలను బహూకరించారు.

ఎర్లెందు తాలూకాలో ఉగ్రవాదులు జరిపిన దౌర్జన్య కృత్యంలో ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు గిరిజనుల కార్యకుటుంబాలకు వెయ్యి రూపాయల చొప్పున నగదు అవార్డులను కలెక్టర్ పంచిపెట్టారు. అన్ని పబ్లిక్, ప్రయివేట్ సంస్థలపైజాతీయ పతాకాల ఆవిష్కరణ జరిగింది.

విశాఖపట్నంలో

విశాఖపట్నం, ఆగస్టు 18— విశాఖపట్నంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలు కొనసాగాయి. అన్ని విద్యా సంస్థలు, పబ్లిక్, ప్రైవేటు సంస్థల భవనాలపై జాతీయ పతాకాల ఆవిష్కరణ జరిగింది. ఉదయం ఇక్కడ పోలీసు పెరేడ్ మైదానంలో పోలీసుదళాలు కవాతు ప్రదర్శనం జరిపి సమర్పించిన గౌరవ వందనాన్ని విశాఖ జిల్లా కలెక్టర్ శ్రీ జయధీరతరెడ్డి స్వీకరించి, దేశంలో అత్యయిక పరిస్థితి ప్రకటించినతరువాత అందివచ్చిన సత్ఫలితాల గురించి ప్రస్తావించారు. అంతకుముందు ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకు తోడ్పడవలసిందని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

అనంతరం కలెక్టర్ శ్రీ జయధీరతరెడ్డి హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియం కౌన్సిల్ క్లర్కు బహూకరించారు.

హైదరాబాద్‌లోని చిర్కుతపల్లిలో 18 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన మునిసిపల్ మార్కెట్టును ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

ప్రతి జిల్లాలో రెండు, మూడు పరిశ్రమల స్థాపన

రాష్ట్రమంత్రి శ్రీ పి. బసిరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఆగస్టు 18— ప్రతి జిల్లాలోను రెండు లేదా మూడు పరిశ్రమలు నెలకొల్పడానికి పారిశ్రామికాభివృద్ధి సంస్థ నిర్ణయించినట్టు రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ బసిరెడ్డి చెప్పడించారు.

అనకాపల్లి సమీపంలో "అచ్చాపుర్ ప్రొడక్ట్స్" యూనిట్‌ను నేటి ఉదయం శంకుస్థాపనచేసి ఆ పరిశ్రమలు నెలకొల్పడానికి 890 కోట్ల రూపాయలు చెల్లుబడి పెట్టగలవని అయన అన్నారు.

రాష్ట్రంలో మెరైన్, వ్యవసాయ, అటవీ సంపద ప్రాతిపదికగా పరిశ్రమలు నెలకొల్పడానికి అపారమైన అవకాశాలు కలవని అయిన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో డబ్బును పరిశ్రమలు నెలకొల్పడానికి వినియోగించాలని శ్రీ బసిరెడ్డి విజ్ఞప్తిచేశారు.

ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతంలో సముద్ర ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమలు నెలకొల్పడానికి అపారమైన అవకాశాలు కలవని అయన వివరించారు.

ఏపీలో ఒక ప్రాంతంలో మాత్రమే పరిశ్రమలను కేంద్రీకరించడం మంచిది కాదని శ్రీ బసిరెడ్డి హెచ్చరించారు.

ప్రాంతీయ అసమానతలు లేకుండా చూడడానికి వివిధ ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పాలని అయన సూచించారు.

ప్రభుత్వం ముమ్మర పారిశ్రామిక కార్యక్రమాన్ని చేపట్టిన ఫలితంగా అత్యవసరమైన రాష్ట్రంలో చేలాతిపరిశ్రమలు నెలకొనవచ్చునని మంత్రి చెప్పడించారు.

"అచ్చాపుర్ ప్రొడక్ట్స్" యూనిట్ ఏడాదికి 161 వేల రూపాయల విలువగల ఉత్పత్తి చేస్తుంది. ప్రిణింగ్‌కు కూడా ఇందులో అవకాశాలు వున్నాయి.

ఈ సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ కె. జయధారతరెడ్డి స్థానిక ప్రజలు ఈ ఫ్యాక్టరీని నెలకొల్పడంపట్ల సంతోషం వ్యక్తం చేశారు.

సుదీర్ఘమైన కోస్తాగల ఆంధ్రప్రదేశ్‌లో చేపల పరిశ్రమను అభివృద్ధిపరిచి అపారమైన అవకాశం కలదని అయన అన్నారు.

ఒక పదేళ్ళ సంస్థ జరిపిన సర్వే ప్రకారం విశాఖపట్నంలో పరిశ్రమల స్థాపనకు మంచి అవకాశం కలదని, ఇక్కడ 500 పరిశ్రమలు నెలకొల్పవచ్చునని జిల్లా కలెక్టరు చెప్పడించారు.

ఈ యూనిట్ మేనేజింగ్ పార్టనర్ శ్రీ కె. సుబ్బారెడ్డి మాట్లాడుతూ "అచ్చాపుర్" ప్రొడక్ట్స్ పది మెకనైజ్డ్ పడవలను, రెండు ట్రాలర్స్‌ను సంపాదించగలదని అన్నారు.

మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జె. నాగిరెడ్డి మాట్లాడుతూ సముద్ర ఉత్పత్తుల ఎగుమతి లక్ష్యాలను కల్పించడానికి ప్రభుత్వం సత్వర చర్యలు గైకొనాలని విజ్ఞప్తి చేశారు.

పల్లెలు - బస్తీలు

గరీబీ హఠావో

భారత సమితి ఆధ్వర్యాన ఇటీవల స్థానిక అర్య, వైశ్య కళ్యాణ మండపంలో శ్రీ దాలగంగాధర తిలక్ జయంతి జరిగినది. శ్రీ నెమ్మాని వెంకటప్పయ్య శాస్త్రి సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కోగంటి దున్నా దుర్లిశార్దూల కవి, కోయూరి శ్రీరాములు, బుర్లంపల్లి రామరింగేశ్వరశర్మ, చిరంజీవులు బూసా రేణుకారాధ్య, బూసా పంతులాచార్య, బూసా విశ్వారాధ్య ప్రభృతులు శ్రీ దాలగంగాధర తిలక్ దేశ సేవలను కొనియాడారు.

బందరు

కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం కార్యవర్గం వారు ఇటీవల ప్రెసిడెంటు శ్రీ పి. లోకేశ్వరరావు అధ్యక్షతన ఇక్కడ సమావేశమై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించిన 20 సూత్రాల పథకానికి తమ పూర్తి మద్దతు తెలియచేస్తూ తీర్మానించారు.

చీరాల

ఇటీవల ప్రకాశం జిల్లా చీరాల ఎ.పి. ఎస్. ఆర్. టి. సి. లైసెన్సు పోర్టర్ల సమావేశం శ్రీ పులకం రామపరెడ్డి అధ్యక్షతన జరిగినది. అత్యయిక పరిస్థితుల దృష్ట్యా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రవేశపెట్టిన 20 సూత్రాల ఆర్థిక పథకాన్ని అనుసరిస్తూ, దానిని సక్రమంగా పటిష్టవంతంగా అమలు పరచడానికి పట్టుదలతో, క్రమశిక్షణతో కృషి చేయవలసినదని అధ్యక్షులు ఎకగ్రీవంగా శపథం చేస్తూ తీర్మానించారు.

ఈద్పుగల్లు

స్థానిక జిల్లా పరిషత్తు హైస్కూలులో పనిచేస్తున్న శ్రీ కొప్పర్తి రామచంద్రరావు ఇటీవల సెకండర్‌గ్రేడ్ ఉపాధ్యాయులుగా పదవీ విరమణచేశారు. ఈయన పశ్చిమ గోదావరి జిల్లా తణుకు వాస్తవ్యులు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఆయనకు మెమెంటో ఘనసన్మానం చేశారు.

చినకొండూరు

సర్వాంతజిల్లా రామన్నపేట పంచాయతీ సమితిలో ఇటీవల జరిగిన బహిరంగ సభలో రాష్ట్రమంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి అత్యయిక పరిస్థితి ప్రకటించడానికి గల కారణాలగురించి వివరించారు. జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ ఎ. నరసింహారావు స్వాగతం చెప్పారు. సమితి అధ్యక్షులు శ్రీ జి. ఆనందరెడ్డి అధ్యక్షతన జరిగినసభలో జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కె. రంగారెడ్డి కూడా ప్రసంగించారు. శ్రీ వెంకట్రామరెడ్డి వందన సమర్పణ చేశారు.

మంగళగిరి

గుంటూరుజిల్లా మంగళగిరి పురపాలక సంఘంవారు ఇటీవల చైర్మన్ శ్రీ గోలి గోపాలరావు అధ్యక్షతన సమావేశమై ప్రధాని 20 సూత్రాల ఆర్థిక పథకానికి పూర్తి మద్దతునిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

రాజమండ్రి

పట్టణ విద్యార్థి కాంగ్రెసు కార్యవర్గసభ్యులు ఇటీవల సమావేశమై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక పథకానికి తమ పూర్తి మద్దతును ప్రకటిస్తూ, వాటి అమలుకు తీవ్రమైన కృషి జరుపవలసిన విధ్యర్థం తీర్మానించారు. సమావేశానికి ప్రెసిడెంటు శ్రీ టి. బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.

విజయవాడలో నూతనోత్సాహంతో స్వాతంత్ర్యోత్సవాలు

విజయవాడ, ఆగస్టు 18— విజయవాడ పట్టణంలోని ఉన్నత విద్యాసంస్థలు, ప్రభుత్వకార్యాలయాలు, వృత్తి సంఘాలు మొన్న 29 వ స్వాతంత్ర్య దిన వేడుకలు ఉత్సాహంతో జరిపాయి.

సిటీ కలెక్టరు కార్యాలయంలో జరిగిన ఉత్సవంలో సిటీకలెక్టరు శ్రీ ఎ.వి.ఎస్. రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రదర్శనతో కష్టపడి పనిచేయవలసిందిగా అయన ఉద్యోగులను, ప్రజలను విజ్ఞప్తి చేశారు. పట్టణ డి.ఎస్.పి. శ్రీ వి. రామచంద్రుడు సెంట్రల్ ఎక్సైజ్ డిస్ట్రిక్ట్ కార్యాలయంలో జరిగిన వేడుకలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టరు ఆర్. గోవిందరాజులు, లయన్స్‌క్లబ్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ పి. ఆనందస్వామి జాతీయ పతాకాలను ఎగురవేశారు.

బెజవాడ జూయలర్స్ అండ్ వాచ్ యస్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యాలయంపై సంఘం అధ్యక్షులు, విజయవాడ సిటీ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ సద్దా కోటిసూర్యప్రకాశరావు చౌదరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యదర్శి శ్రీ మోహన్‌లాల్‌సాబు మిఠాయిలు పంచిపెట్టారు.

ప్రముఖ కాంగ్రెసు కార్యకర్త పానన్ పల్‌చమీలాల్ తమ సోదరుని స్మృత్యర్థం మిఠాయి పొట్లాలు పంచిపెట్టారు.

విజయవాడ ఫైనాన్సర్స్ అండ్ పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ కార్యాలయంపై సంఘం అధ్యక్షులు శ్రీ లాల్‌చంద్ తమ్మడియా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

గాంధీనగరంలోని పట్టణ బి.ఎన్.టి. యు.సి. కార్యాలయంపైన, పట్టణ తాళ్ళ ముఠా కార్మికుల సంఘం కార్యాలయంపైన కృష్ణాజిల్లా బి. ఎన్. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ పి. పాండురంగారెడ్డి జాతీయజెండాను ఎగురవేశారు.

విజేతానంద నెంటెనరీ హైస్కూలులో పీఠపై తరగతిలో అత్యధికంగా మార్కులు పొందిన విద్యార్థి ఎం. వీరభద్రశర్మ జాతీయ జెండాను ఎగురవేయగా, పట్టణంలోని వివిధ ప్రాంతాలలో పతాకాలను సేవాదళం అధ్యక్షులు ఏర్పాటయిన ఉత్సవాలలో డాక్టర్ రావి శ్రీరామమూర్తి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

పట్టణ లయన్స్‌క్లబ్ మొన్నస్వాతంత్ర్య దినోత్సవాలలో భాగంగా చేపలకు అన్నదానం జరిపింది. సాయంత్రం జరిపిన స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించింది.

గాంధీనగరంలోని రాష్ట్ర సమాచార కేంద్రం ప్రత్యేకంగా పిల్లలకోసం పిలిం ఏర్పాటుచేసింది. మాచవరంలోని హరిజనవాడలో జరిగిన ఉత్సవంలో శాసనసభ్యురాలు శ్రీమతి సరోజిని ఆనందబాయి జాతీయపతాకాన్ని ఎగురవేశారు. హరిజన నాయకులు శ్రీ కె. వెంకటస్వామి అధ్యక్షత వహించారు.

రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ హాలుపక్క శ్రీ సి. సాంబశివరావు, శ్రీ శారదా విద్యాలయంలో శ్రీ జి. వి. ఎస్. శర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. క్రీస్తు స్మారక ప్రాథమిక పాఠశాలలో జి. జోసఫ్, రైల్వే ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన ఉత్సవంలో డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు శ్రీ ఎస్. శివస్వామి పతాకాలను ఎగురవేశారు.

విజయవాడలో ఉపాధికల్పన పథకం కింద ఏర్పాటుచేసిన 63 చౌక విద్యుదీపాలపథకం 29 వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా విజయవాడ చౌకదుకాణాల డీలర్ల అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ ఎస్. వై. దాసు ఆధ్వర్యాన జాతీయ జండా లను ఆవిష్కరించారు.

ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు

నరసంపేట, ఆగస్టు 18— వరంగల్లు జిల్లా నరసంపేటలోని ప్రభుత్వం ఆసుపత్రిలో 13 వ తేదీన లింగపురానికి చెందిన శ్రీ సమ్మయ్య భార్య శ్రీమతి చేమలపల్లి నరసమ్మకు ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జన్మించారు.

మొదట ఆడపిల్ల పుట్టినది. మరి 20 నిమిషాలకు మగపిల్లవాడు పుట్టాడు. మరి అరగంటకు ఆడపిల్ల జన్మించినది.

ఇది రమారమి పదవ కాన్పు. తల్లీ బిడ్డలు క్షేమంగా వున్నారని డాక్టరు కె. వెంకటరెడ్డి తెలియజేశారు.

ప్రధాని పథకానికి కరూలు జిల్లా పరిషత్తు ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, ఆగస్టు 18—కర్నూలు జిల్లా పరిషత్తు సర్వసభ్యసమావేశం ఇటీవల జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో ప్రధాని 20 అంశాల ఆర్థిక పథకాన్ని బలపరుస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

సభలో శ్రీయుతులు సి. పి. తిమ్మారెడ్డి, కె. అంకిరెడ్డి, జి. వసంతగుప్తా, పి.ఎ. రమణమిరెడ్డి, జి. రామభూపాల్ రెడ్డి, కె. ఇ. మాదన్న, కె. పద్మిలేటిరెడ్డి ప్రభృతులు మాట్లాడుతూ ధరలు పెరగకుండా చూడాలని, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను శీఘ్రగతిని అమలు జరపాలని కోరారు.

అమలుకున్న పరిశ్రమలను పొడిగించడానికి అవకాశాలు, అనధికారులు గైకొనవలసిన చర్యలు గురించి ఈ సమావేశంలో చర్చించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కె. కోసలరాజు మాట్లాడుతూ అందరి సహకారంతో 20 అంశాల ఆర్థిక పథకాన్ని ఎలా అమలు జరపవచ్చునో వివరించారు.

కర్నూలు జిల్లాకు పంచదార కోటాను పెంచడానికి కృషిచేస్తున్నట్టు డి.ఆర్.ఓ. శ్రీ టి. జె. పాల్మాన్ చెప్పారు.

15 లక్షల ఖర్చుతో స్ట్రాబోర్డు ఫ్యాక్టరీ

అమృతలూరు సమితిలో స్థాపనకు ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఆగస్టు 18— గత శనివారం అమృతలూరులో స్థానిక పంచాయతీ సమితి స్థాయిలో సమీకృత పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా అమృతలూరు సమితి కార్యాలయంలో జరిగిన సమావేశానికి సమితి అధ్యక్షులు శ్రీ దాసుబారి రామమోహనరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి (గుంటూరు) సమావేశాన్ని ప్రారంభించారు. సర్వశ్రీ పి. సోమశేఖర్, కె. పట్టాభిరామయ్య, కె. శ్రీరాములు, జి.ఎస్. ప్రసాద్ ఉపన్యాసాలు, ఆయాల గురించి వివరించారు.

సమావేశంలో పాల్గొన్న శ్రీ యక్కపాటి వెంకట్రావు (ఎం.ఎల్.ఎ.) పరిశ్రమలశాఖ అధికారులకు అనువైన పరిశ్రమల స్థాపనకై తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. అమృతలూరు సమితి ప్రాంతంలో 15 లక్షల పెట్టుబడితో స్ట్రాబోర్డు ఫ్యాక్టరీ నెలకొల్పేందుకు సమితి అధ్యక్షులు శ్రీ దాసుబారి రామమోహనరావు సన్నద్ధత తెలియజేశారు. దారపుఉండల ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు ఇందూరు మహిళా మండలి సభ్యులు ముందుకు వచ్చారు.

పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు రావలసిందని యువకుల, మహిళాసంస్థలకు అమృతలూరు సమితి బి. డి. ఓ. శ్రీ కె. పీర్రాజు విజ్ఞప్తి చేశారు.

శ్రీ కె. లింగారావు వందన సమర్పణ చేశారు.

భవనాల కంట్రోలర్‌గా శ్రీ గురుదాస్ నియామకం

హైదరాబాద్, ఆగస్టు 18— 1960 ఆంధ్రప్రదేశ్ భవనాల (అద్దె, ఖాళీ చేయించడం) చట్టం ప్రకారం భవనాల కంట్రోలర్‌గా ఆరోగ్యం, గృహాలు, పురపాలక శాఖల జాయింట్ కార్యదర్శి శ్రీ గురుదాస్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

వివాహమహోత్సవాలు

గుంటూరు, ఆగస్టు 18 — స్థానిక మునిసిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్య జ్యేష్ఠపుత్రుడు చిరంజీవి రాజేంద్రప్రసాద్‌కు, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ నీహార్. రామలింగేశ్వరరావు కనిష్ఠపుత్రిక సౌభాగ్యవతి సరస్వతీదేవికి 18 వ తేదీన ఇక్కడ వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిగినది. కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, రాజ్యసభ సభ్యులు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్, రాష్ట్ర మంత్రులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు, శ్రీవల్లూరుబ్బారాయుడు, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ మరి పెద్దమంది అధికార, అనధికార ప్రముఖులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

విజయవాడ, ఆగస్టు 18— సుధాకర్ లిథో ప్రింటర్స్ యజమాని శ్రీ కె. రామం ద్విటీయ పుత్రుడు చిరంజీవి డాక్టరు సుధాకర్ గాంధీజీకి, గుంటూరుజిల్లా కలెక్టరు పి. ఎ. శ్రీ పి. ఎస్. వరప్రసాదరావు పుత్రిక సౌభాగ్యవతి విరాజ్ రామాదేవికి 15 వ తేదీన గుంటూరు స్టాల్ గర్ల్స్ హైస్కూల్ లో వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిగినది. పెక్కుమంది ప్రముఖులు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా 16 వ తేదీన విజయవాడ రైస్ మిల్లర్స్‌హాల్‌లో 'రిసెప్షన్' జరిగినది.

ఏలూరులో కాంగ్రెస్ కార్యకర్తలసమావేశం

మంత్రి శ్రీ మండలి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, ఆగస్టు 18— శ్రీమతి ఇందిరా గాంధికి జై, కాంగ్రెసుకు జై అనే నినాదాలు ఇక్కడ జరిగిన కాంగ్రెసు కార్యకర్తలు ప్రధాని 20 సూత్రాల పథకాన్ని అమలు జరిపేందుకు పూనుకొనాలని ఇటీవల ఏలూరు జిల్లా కాంగ్రెసు భవనంలో జరిగిన సభలో విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు పిలుపునిచ్చారు.

సమావేశానికి శ్రీ కీర్తి ప్రభాకర్ అధ్యక్షత వహిస్తూ 20 సూత్రాల పథకాన్ని వివరించారు.

తొలుత జిల్లాకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ గుడ్డి వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

తరువాత శ్రీ ఎం. ఎల్. సభనిచూ అని వ్యవహరిస్తూ అందరిని రైతులోకోలు అమలుపరచడం జరిగింది.

ఏలూరులో కాంగ్రెస్ రేపోగుంట స్టేషన్‌లో మోసగాని అరెస్టు

ఏలూరు, ఆగస్టు 18—ఏలూరుకు చెందిన బి. జోగారావు రైతులోకోలు ఒక అధికారిగా నటిస్తూ మోసగించ ప్రయత్నించాడన్న ఆరోపణపై అతనిని రేపోగుంట రైల్వే స్టేషన్ పోలీసులు తొమ్మిదవ నెంబరు అర్రాలు చేశారు.

జోగారావు నడిగూడెం రైల్వేలు చెందిన ఒక బ్రాంచింగ్ డిస్ట్రిక్ట్ ఎకౌంటెంటు కలుసుకునేందుకు రైల్వే డిస్ట్రిక్ట్ అధికారిగా అప్పుడప్పుడు వస్తాడని అతడు చెప్పాడు. ఎంక్వైరీ చేయగా అతడు ఆ పోస్టు మోసగాడని తేలింది.

ఈ సంగతి పి. ఎస్. నరసింహారావు అనే వ్యవహారిస్తుండగా అతనిని రైల్వేపోలీసు అదుపులోనికి తీసుకున్నారు.

గ్లాక్సోస్-డి మీకు తక్షణ శక్తిని ఇస్తుంది!

గ్లాక్సోస్-డి® గ్లాక్సోవారి వస్తువు

యహీకో

హైబ్రిడ్ జొన్న మరియు హెచ్చు దిగుబడి నిచ్చు వంగడముల ఉత్పత్తిదారులు

త్వరపడండి: మీ పొలములో మహీకో విత్తనములు నాటండి.

మహీకో కానుక—మహీకో పరిశోధన నుండి ఎమ్.ఎస్.హెచ్.-11, ఎమ్.ఎస్.హెచ్.-21, ఎమ్.ఎస్.హెచ్.-3 అను మూడు హైబ్రిడ్ జొన్న రకములు, మరియు సి.ఎస్.హెచ్.-1, సి.ఎస్.హెచ్.-5. జరిగిన పొలాలలో ప్రయోగాలు జరిపిన మీమట్టనే మహీకో పరిశోధిత హైబ్రిడ్ వంగడములు రైతులకు పంచబడుతున్నవి. ప్రతివారోలను 'మహీకో' విత్తనముల నాణ్యతను పర

భారత తంతి - తపాల శాఖ

జనరల్ మేనేజర్, టెలికమ్యూనికేషన్స్‌వారి

కార్యాలయం, ఆంధ్రసర్కిల్, హైదరాబాద్

కావలెను

ఈ క్రింది విధంగా టైమ్ స్కేలు గుమస్తాలు కావలెను.

వ. నెం.	ఇంజనీరింగ్ డివిజన్ పేరు/యూనిట్	లభించు ఖాళీల సంఖ్య రిజర్వు దానివి	షె. తె.	షె. తె.	మాజీ సైనికులు	మొత్తం	అన్‌రిజర్వుడు కోటాలో గత సివెంక్షన్‌లో చివరి అభ్యర్థి పొందిన మార్కుల శాతం
1.	ఏలూరు	5	—	—	1	6	83.00
2.	గుంటూరు	10	2	—	1	13	83.00
3.	హైదరాబాద్	10	2	—	1	13	85.00
4.	కర్నూలు	1	—	—	—	1	80.33
5.	నెల్లూరు	4	—	—	—	4	85.22
6.	రాజమండ్రి	14	2	2	2	20	80.50
7.	సికింద్రాబాద్	5	1	1	—	7	83.30
8.	విశాఖపట్నం	10	2	—	1	13	80.33
9.	సర్కిల్ టెలిగ్రాఫ్ స్టోర్స్, సికింద్రాబాద్	3	—	1	—	4	83.20
10.	టెలికమ్యూనికేషన్ అకౌంట్స్	3	1	—	—	4	83.40

(***) సర్కిల్ అంతటా ట్రాన్స్‌ఫర్ వుంటుంది. సర్కిల్‌లోని ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీ దేనిలోనైనా రిజిస్టర్డు చేయించుకొన్న దరఖాస్తుదారుడు దరఖాస్తు చేయుటకు అర్హుడై వున్నాడు.

గమనిక:—ఖాళీలు మార్పు వుండవచ్చును.

జీతం స్కేలు:— రు. 260—8—300— ఇ బి —8—340—10—360—12—480. మరియు సాధారణ అలవెన్సులు.

వయస్సు: 1 జూలై 1975 నాటికి 18 సంవత్సరములకుపైన 25 సంవత్సరములకు లోపు గరిష్ట వయో పరిమితి (1) షెడ్యూలు కులములు/తెగలకు 5 సంవత్సరముల (2) మాజీ సైనికులు/లోగడ తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చిన శరణార్థులకు, బర్మా, సిలోన్ కాందిశీకులకు, గోవా, దామన్, దయ్యూ వగైరా వివాసులకు ఆయాల్లో గల నిబంధనలకు సడలింపు అనుమతింపబడును.

విద్యార్హతలు: మెట్రిక్యులేషన్ లేక ఒక యూనివర్సిటీ లేదా బోర్డుచే అందుకు సమానంగా గుర్తించిన పరీక్ష.

సెలక్షన్: పై పరీక్షలలో లభించిన మార్కుల ఆధారంగా హెచ్చు విద్యార్హతలకు నిబంధనల మేరకు ఇచ్చే బోనస్ మార్కులు కలుపుకొని, రాష్ట్ర కలేక్టర్ల ప్రభుత్వములకు చెందిన గెజిటెడ్ ఆఫీసరు సక్రమంగా అటెస్టు చేయబడి, హోదాను తెలిపే స్టాంపు వేయబడిన పాస్/ప్రావిషనల్ సర్టిఫికెట్ల కాపీలను అభ్యర్థులు దాఖలు చేయవలెను.

శిక్షణ: మూడు నెలలు. ఈ కాలంలో నెలకు రు. 80 స్టయిపండు చెల్లింపబడును. మొదటి ట్యాక్స్‌ని 1975 నవంబరు/1976 జనవరికి విలువవచ్చును.

గమనిక: దరఖాస్తుదారుడు, తాను దరఖాస్తుచేసుకున్న యూనిట్‌కు సంబంధించిన ఒక ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీలో తన పేరు నమోదుచేసుకొని యుండవలెను. ఇంజనీరింగ్ డివిజన్లయొక్క జూనియర్ డిక్షన్ ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీలకు తెలియపర్చబడినది. ఈ విషయము లన్ని ఆ ఆఫీసులనుండి తెలుసుకొనవచ్చును. ఇంజనీరింగ్ డివిజన్ జూనియర్ డిక్షన్‌కు వెలుపలి ప్రాంతంనుండి అభ్యర్థులు దాఖలుచేసే దరఖాస్తులు నిరాకరింపబడును.

సాధారణ కాగితముపై ఈ క్రింది వివరములలో కూడిన దరఖాస్తులు ఆఫీస్ ఆఫ్ జనరల్ మేనేజర్, టెలికమ్యూనికేషన్స్, ఆంధ్ర సర్కిల్, హైదరాబాద్—500001 వారికి 2 సెప్టెంబరు 1975 తేదీలోగా చేరునట్లు పంపవలెను. నిర్ణీత తేదీకి తర్వాత అందే దరఖాస్తులు నిరాకరింపబడును.

1. పూర్తి పేరు.
2. పూర్తి పోస్టల్ అడ్రసు.
3. పుట్టిన తేదీ (క్రీస్తుశకపు) (మెట్రిక్యులేషన్ లేక దానికి సమాన పరీక్షకు సంబంధించిన సర్టిఫికెట్‌లో నమోదైనది.)
4. షెడ్యూలు కులము / షెడ్యూలు తెగలకు చెందినవారా! అయితే
   (ఎ) కులము పేరు, మతము పేరు. షె. కు మాత్రమే.
   (బి) తెగల పేరు, షె. తె. మాత్రమే.
5. మాజీ సైనికులైనట్లయితే, డిస్చార్జి సర్టిఫికెట్‌తోసహా వివరములు గల సర్టిఫికెట్ కాపీ జతపర్చవలెను.
6. విద్యార్హతలు: మెట్రిక్యులేషన్ లేక సమాన పరీక్షనుండి ఈ క్రింది విధంగా తెలియపర్చవలెను.
   (ఎ) ఎస్. ఎస్.ఎల్.సి లో పొందిన మార్కులు మరియు హిందీమిన హాయించి గరిష్ట మార్కుల మొత్తం.
   (బి) ఎస్. ఎస్. సి.లో పొందిన మార్కులు మరియు రెండవ భాషగా హిందీ మినహాయించి గరిష్ట మార్కుల శాతం.
   (సి) హెచ్.ఎస్.సి./హెచ్.ఎస్.ఎం. పి. ఎస్.ఎల్.సి./హెచ్.ఎస్.సి.ఎం.పి. మార్కులు హిందీ కలుపుకొని.
   (డి) ఇంటర్మీడియెట్/పి.యు.సి. లో పొందిన మొత్తం మార్కులు.
   (ఇ) గ్రాడ్యుయేషన్‌లో మూడు సంవత్సరములలో పొందిన మార్కులశాతం అనగా పార్టు I, పార్టు II వగైరా. అభ్యర్థి బోనసు మార్కులు హెచ్చు విద్యార్హతలు పొందగలిగి వున్నట్లయితే ప్రతి పరీక్షకు సంబంధించి మార్కుల శాతం రెండు దశాంశముల వరకు అచ్చితంగా తెలియపర్చవలెను.
7. రిజిస్ట్రేషన్ నెంబరు అభ్యర్థి నమోదు చేసుకున్న ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజి పేరు.
8. అభ్యర్థి కోరుతున్న డివిజన్ పేరు. (కుడిచేతివైపు భాగంలో కూడా పెద్ద అక్షరములలో సూచించవలెను).
9. దరఖాస్తుదారుని సంతకము.

గమనిక:— షెడ్యూలు కులము/ షెడ్యూలు తెగలు/ మాజీ సైనికులు, వారికి సంబంధించిన కేటగిరీ పేరు దరఖాస్తు ఫారం పైభాగంలో స్పష్టంగా పేర్కొనవలెను.

ఈ క్రింది డాక్యుమెంట్లు దరఖాస్తుకు జతపర్చవలెను :—

1. పుట్టిన తేదీ (క్రీస్తు శకం)కి సంబంధించి ఎస్. ఎస్. ఎల్. సి. రిజిస్టరు/ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్ నమోదైన దానికి అటెస్టు చేసిన కాపీ
2. పైన 6 వ పేరా (ఎ) నుండి (ఇ) వరకు గల విద్యార్హతలకు సంబంధించిన మార్కుల జాబితాలు.
3. షెడ్యూలు కులములు/ షెడ్యూలు తెగలకు సంబంధించి క్రమపైన ఫారంలో పొందిన కాస్ట్ సర్టిఫికెట్
4. మాజీ సైనికుల విషయంలో డిస్చార్జి సర్టిఫికెట్

గమనిక:— దరఖాస్తులలో ఒరిజినల్ సర్టిఫికెట్లు జతపర్చరాదు. రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వములకు చెందిన గజిటెడ్ ఆఫీసరుచే అటెస్టుచేసి, హోదాను తెలిపే స్టాంపు వేయబడిన సర్టిఫికెట్ కాపీలు మాత్రమే పంపాలి. దరఖాస్తులను పైన తెలిపిన వరుస క్రమంలో వివరాలు ఇవ్వవలెను. అవసరమైన డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లు దాఖలుచేయకపోయినను, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ వివరాలు ఇవ్వకపోయినను దరఖాస్తును నిరాకరించే అవకాశం వుంటుంది. దరఖాస్తు దాఖలుచేసిన దరిమిలా డాక్యుమెంట్లు విధిగా అందినప్పుడు వాటిని జతచేయడం వీలువడదు. ఎన్నికైన అభ్యర్థులకు మాత్రమే వారి సెలక్షన్ గురించి తెలియపర్చబడగును. ఇతరులతో ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరములు జరుగవు.

దరఖాస్తులను వుంచిన కవరు పైభాగంలో "టైమ్ స్కేల్ గుమస్తాల కేడరుకు నియామకానికి దరఖాస్తు అని స్పష్టంగా వ్రాయవలెను.

జనరల్ మేనేజర్,

టెలికమ్యూనికేషన్స్, హైదరాబాద్.

DAVP. 711 (172)75/Ad VII Dt. 7. Aug 75.

బొంబాయి బాడ్మింటన్ పోటీలు

పురుషుల ఫైనల్స్‌లో ప్రకాశ్ పాడుకునే గెలుపు

బొంబాయి, ఆగస్టు 18— పి. కె. హిందూ జంఖానా బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు పురుషుల ఫైనల్స్‌లో జాతీయ ఛాంపియన్ ప్రకాశ్ పాడుకునే నిన్న సురేష్ గోయల్‌ను 15-10, 15-4 తేడాతో ఓడించారు.

ఈ సీజన్‌లో నగరంలో జరిగిన బాడ్మింటన్ పోటీలలో పాడుకొనే సాధించిన విజయాలలో ఇది నాల్గవది.

మహిళల సింగిల్స్ ఫైనల్స్‌లో నట్మనీ రాజన్ ఉమామూర్తి 12-10, 11-2 తేడాతో ఓడించారు.

డబుల్స్ ఫైనల్స్‌లో రైల్వేస్ జట్టు గెలుపు

పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లో రైల్వేజట్టు చెందిన సురేష్ గోయల్, దినేష్ పాట్రాంగంగూర్, వి. గాంధీలను 15—7, 16—18, 17—14 తేడాతో ఓడించారు.

మినీ నేషనల్ వాలీబాల్ పోటీలకు ఆంధ్రజట్టులు

హైదరాబాద్, ఆగస్టు 18— సెప్టెంబరులో హైదరాబాదులో జరగనున్న మినీ నేషనల్ వాలీబాల్ పోటీలకు ఆంధ్ర ప్రదేశ్ జట్టు బాలురు, బాలికల జట్టుల పేర్లను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ హరనాథ్‌బాబా ఈ క్రింది పేర్లను ప్రకటించారు :

బాలికలు : పణికుమారి, ఆర్. కృష్ణకుమారి (గుంటూరు జిల్లా), ఎం. ఉష, కె. పద్మి కార్తికేశ్వరి (కృష్ణాజిల్లా). బి. రాధారెడ్డి, ప్రశాంతరెడ్డి, జి. పద్మజాంబ, పి. జె. రీటా, అనిత, టి. సుహాసిని, టి. గురేసిని, టి. సుహాసిని, అనంతలక్ష్మి, అనిషా బిర్జిస్ (హైదరాబాద్ సిటీ).

బాలుర జట్టు: జి. బాలమురళీధర్ (శ్రీకాకుళం జిల్లా), ఎస్. సత్యనారాయణ(పశ్చిమ గోదావరి జిల్లా). డి. మోహనరాజు, ఆర్. దుర్గాప్రసాదరావు (కృష్ణాజిల్లా). కె. వి. వి. రాజు, కె. వి. కె. వి. రాజు (గుంటూరు). బాషా సాహెబ్ (కడప). కె. పిచ్చయ్య (వరంగల్లు). షహీద్ అలీఖాన్, ప్రకాశ్, జి. గణేష్, నిజాముద్దీన్ అన్సారీ, సవీన్ మనూర్, మెల్విన్ బెర్నార్డ్, సయ్యద్ అజార్ ఖాద్రి, షఫీకర్ రహమాన్ (హైదరాబాద్ సిటీ).

బాలురకు కోచ్‌గా శ్రీ టి. గోపాల్, బాలికలకు కోచ్‌గా శ్రీమతి ఇందిరా అనంతసేన వ్యవహరిస్తారు. బాలికల జట్టుకు సుదాగంగా మేనేజర్ కాగా, బాలురజట్టుకు శ్రీ జి. పల్లికార్జునరావు మేనేజర్.

మెర్డెకా ఫుట్‌బాల్: దక్షిణకొరియా గెలుపు

కౌలాలంపూర్, ఆగస్టు 18— మెర్డెకా ఫుట్‌బాల్ పోటీల ఫైనల్స్‌లో మలేసియా జట్టును దక్షిణ కొరియా 1—0 గోలుతేడాతో ఓడించి ఛాంపియన్‌షిప్ సాధించింది.

మహిళల హాకీ పోటీలు

సాంటియాగో (చైలీ) ఆగస్టు 18— అయిదుదేశాల మహిళా హాకీ పోటీలలో నిన్నరాత్రి భారత జట్టును అర్జెంటీనా జట్టు 2-0 తేడాతో ఓడించింది.

రాజేంద్రనాథ్ ఘోష్ మృతి

అగర్తలా, ఆగస్టు 18— ప్రముఖ ఫుట్‌బాల్ ఆటగాడు రాజేంద్రనాథ్ ఘోష్ గత శుక్రవారం రాత్రి ఇక్కడ మరణించారు. రాజుఘోష్‌గా పేరుగాంచిన ఈ శ్రీకాకాడని వయస్సు 80 సంవత్సరాలు.

ఆకాశవాణి

బుధవారం, ఆగస్టు 20

విజయవాడ

ఉ॥ 7-00 వాద్యబృందం. 7-15 లయవిన్యాసం. మ॥ 11-45 చిత్రతరంగిణి. 12-05 ఎస్. పి. ఆర్. విఠల్‌రావు: గాత్రం. 1-20 చిత్రతరంగిణి. 2-10 కల్పలత. సా॥ 5-30 ఎస్. పి. ఆర్. విఠల్‌రావు : గాత్రం. 6-30 యువవాణి: "మరుపరీక్ష" — కె. సుబ్రహ్మణ్యం ఏకపాత్రాభినయం. "మారుతున్న యువతరం" స్కెచ్ ఆర్. వాగ్దేవి. లలిత సంగీతం. 7-15 పల్లవీపటు "వచ్చాలంలో వచ్చే పక్షి వ్యాధులు" సంభాషణ. 8:00 రసమాధురి. 8-05 "నీతల్యుగారి సంసారం" కుటుంబ కథ—సీరియల్ 2 వ భాగం. 8-15 మధువన్. 9-10 పుస్తక సమీక్ష : పాటిబండ సుందరరావు. 9-30 ముత్తుస్వామి దీక్షితుల కృతులు. డి. పశుపతి : గాత్రం. టి. పొన్నారావు: వయొలిన్. వి. కపలాకరరావు: మృదంగం. అన్నవరపు గోపాలం: పుటం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-00 జంత్ర సమ్మేళనం. 7-30 చిత్రనీమ. 7-45 లలిత సంగీతం: డాక్టరు ఎం. బాలమురళీకృష్ణ. 8-20 ఎస్. రమణి, ఎన్. ఎస్. శ్రీనివాస్ : వేణుయుగళం. మ॥ 12-05 సంగీత సుధ : పదురై మణి అయ్యర్ : గాత్రం. 12-40 కార్మికుల కార్యక్రమం-"అదిగో రంగుల నీమ" నాటిక. సమర్పణ: కాకతీయ కళావాహిని. 1-10 చిత్రనీమ. 1-30 మహిళా సమాజం. సా॥ 7-15 ఇల్లువాకిలి రచి లోన్న రకాలు పాఠం-3 నిర్వహణ: డాక్టరు ఎన్. గంగాప్రసాదరావు. 8-00 పసిరాగ పంచకం దీక్షితుల కృతులు సమర్పణ: ఎం. జె. రావు. పి. రుక్మస్వామి. 8-30 మీరు కోరిన పాటలు. 9-15 సినిమా పాటలు. 9-30 కర్ణాటక సంగీత సభ.

హైదరాబాద్—బి

ఉ॥ 6-40 ఈశ్వర అల్లా తేరేనామ్. 9-00 పిల్లిగానే. మ॥ 1-45 వాద్య సంగీత్. 2-00 షేక్ దావూద్ : తబ్లా. 2-30 హిందూస్థానీ సంగీతం. 2-50 వాద్య సంగీత్. సా॥ 8-35 ప్రాదేశిక్ సంగీత్. 9-00 షేక్ దావూద్ : తబ్లా.

యువవాణి

ఉ॥ 7-05 కె. వినీతారెడ్డి : సితార్. 7.20 యూనివర్సిటీ విద్యార్థులకు. సా॥ 6-15 ఎం. వసంతలక్ష్మి : గాత్రం. 7-05 ఇంద్రధనుస్సు. కల్పవల్లి.

విశాఖపట్టణం

ఉ॥ 6-30 పుష్పాంజలి-భక్తిగీతాలు. 7-15 పాడుపల్లి రామకృష్ణయ్య పంపులు: గాత్రం. మ॥ 12-00 మధుమంజరి. 1-20 పదురిపు. సా॥ 8-00 నాపగిరిపేట కృష్ణన్ : నాదస్వరం. 8-30 రాగలహరి. 9-30 "ముత్తుస్వామి దీక్షితు"ని గురించిన సంగీత రూపకం—రచన : వి. నరసింహం. సమర్పణ : బి. ఆర్. మోహనరావు.

కడప

ఉ॥ 7-30 చిత్రాంజలి. 7-45 సంగీతామృతం చౌడయ్య : వయొలిన్. మ॥ 1-10 చిత్రజగత్తు. సా॥ 5-30 హెచ్. కె. నారాయణ : గాత్రం. 8-30 అభిరుచి : శ్రోతలు కోరిన పాటలు.

మద్రాసు-బి

ఉ॥ 7-25 సంగీతం. 7-45 ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం : గాత్రం. సా॥ 9-30 "మనుషులొస్తున్నారు జాగ్రత్త" నాటిక రచన : యండమూరి వీరేంద్రనాథ్.

విపణివీథి

వెండి, బంగారం ధరలు

బొంబాయి, ఆగస్టు 18—

బంగారం స్టాండర్డ్	549-50
వెండి (.996)	1335-00
(.916)	1321-00

మద్రాసు, ఆగస్టు 18—

బంగారంస్టాండర్డు పదిగ్రాములు	567-00
వెండి కిలో	1370-00
పది గ్రాములు	13-60

చక్కెర

మద్రాసులో	458-00 462-00

ధాన్యం

విజయవాడ, ఆగస్టు 18—

మసూరి	126-66
అప్పుడు	109-33
ఉప్పుడు మసూరి	220-00
అప్పుడు	190-00

గుడివాడ, ఆగస్టు 18—

మసూరి ధాన్యం	122-00
అప్పుడు ధాన్యం	108-00

అపరాలు

మినుములు క్వింటాల్	250-00
పెసలు	210-00
శనగలు	205-00
కందులు	167-00
ధనియాలు	345-00

నూనెలు

వేరుశెనగ నూనె	780-00

బెల్లం

అనకాపల్లిలో ఒకటవరకం	238-00
మూడవరకం	218-00

నిత్యావసర వస్తువుల పంపిణీ: ప్రభుత్వానికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18— నిత్యజీవితావసర వస్తువుల పంపిణీని వెంటనే స్థానికం చేయవలెనని, సరసమైన ధరలకు ప్రజలకు అవి లభించేట్టు చూడవలసిందిగా ఇటీవల జరిగిన బి.ఎస్.టి.యు.సి., తదితర కాంగ్రెసు కార్మిక సంఘాల నాయకుల సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

క్రామికుల కనీస వేతనాలను సవరించవలసిందిగాను, సంస్థల యాజమాన్యంలో కార్మికులు పాల్గొనే ఏర్పాటు చేయవలసిందిగా కూడా ప్రభుత్వానికి ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

ముందు మీమనసుల్ని తర్వాత మీ జేబుల్ని విపరీతంగా దోచుకుంటున్న మంచిదొంగ! జేబుదొంగ!!

కందుకూరు గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

ప్రకాశం జిల్లా కందుకూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఈ దిగువ తెల్పిన పనులు చేయుటకు పిలువ వేయబడిన టెండర్లు కందుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయములో తే 29-8-75 వ సాయంత్రము 4-00 గంటలకు స్వీకరింపబడి అదే దినమున 4-30 గంటలకు హాజరు కాబడిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరవబడును. టెండరు పెట్టువారు ఈ గ్రామ పంచాయతీలో గాని ప్రకాశం జిల్లా పరిషత్తులోగాని, ప్రకాశం జిల్లాలో కల పంచాయతీ సమితులలో గాని రిజిస్టర్డు కంట్రాక్టర్లుగా వై యుండవలయును. టెండరుతో పాటు ధరావతు చెల్లించిన రసీదు జతచేయవలయును. టెండరు షెడ్యూలును ఖరీదు చెల్లించి గ్రామ పంచాయతీ కార్యాలయములో తే 28-8-75 వ ఉదయం 11-30 గంటలవరకు తీసుకొనవచ్చును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

నెం.	పని పేరు	షెడ్యూల్ ఖరీదు	ధరావత్తు
1.	మైన్ బజారునుండి (ట్యాంపు రోడ్డు మొదలు) పోతురాజు మిట్ట వరకు పెంటలు మరియు తారు రోడ్డు వేయుట.	రు. పై 10—30	రు. 2750/—
2.	O. V. రోడ్డు బస్సు స్టాండునుండి కోటారెడ్డి హాస్పటలు మీదుగా (via) (పాట్టి శ్రీరాములు విగ్రహము) పెంటలు మరియు తారు రోడ్డు వేయుట.	10—30	2000/—

(సం) డి. వెంకటేశ్వర్లు,

కార్యనిర్వహణాధికారి.

కందుకూరు గ్రామ పంచాయతీ.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao

ఔషిమ్ లోషన్
గజ్జి తామరకు పేటెంటు మందు అన్ని పావులలోను దొరకును
ORIENTAL CHEMICAL WORKS RAO (INDORE)
APB

ఫైనీస్ & ఇండియన్ డిషెస్‌కు
బ్లూనైల్
రెస్టారెంట్ & బార్‌కు దయచేయండి
బోస్: 61000
కాన్వెంట్ ఆఫ్ రోడ్
విజయవాడ 2

కాలంతోపాటు ఎదిగే బహుమతి

అదనంగా మరో బహుమతిని గెలవండి!

మా గోల్డెన్ జూబిలీ సర్టిఫికెట్లు కొనండి!

అన్ని సందర్భాలకు అత్యంత ఆదర్శవంతమైన బహుమతులు. దాని వల్ల వెంకటరాల ప్రయోజనాలున్నాయి. కాలంతోపాటు పెరుగుతూనే వుంటాయి. ఆకర్షణీయమైన నగదు బహుమతులను పొందగలరు. పిల్లల పెళ్ళి, ఉన్నత విద్య, ఇంటి నిర్మాణం లేదా ఆరోగ్యం ఇలా ఎలాంటి అవసరాలు తప్పకుండా మా గోల్డెన్ జూబిలీ సర్టిఫికెట్లు కొనుక్కోవాలి. ఆకర్షణీయమైన నగదు బహుమతులను కూడా పొందండి.

ప్రతినెలా పక్కా చేర్చే లాభం కలిగిస్తుంది. కాబట్టి అన్ని వైపుల నుండి బహుమతులను కూడా అందుకుంటారు. 1000 మంది సర్టిఫికెట్లు 61 నెలల తరువాత 1861 రూపాయలు ఇస్తుంది.

మా గోల్డెన్ జూబిలీ సర్టిఫికెట్లు రు. 100— రు. 1000 రు. 5000— రు. 10,000 లలో లభిస్తాయి.

రు. 250 నుండి రు. 10,000 వరకు గెలిచే బహుమతులు అనేకం

మా ఆకర్షణీయమైన నగదు బహుమతుల గురించి మీరు దగ్గరలోవున్న మా బ్రాంచితో సంప్రదించండి.

సిండికేట్ బ్యాంక్

50 సంవత్సరాల ప్రజల బ్యాంకింగ్

హెడ్ ఆఫీసు : మంగళూరు (కర్ణాటక)

నిర్యాణము

పూజ్యులు మా తల్లిగారు

మారం రంగమ్మ గారు

16—8—75 మధ్యాహ్నం 1-30 [illegible] లో మా స్వగృహములో [illegible]

30-8-75 న దశదినములు

31-8-75 న పిండికార్యము (పెద్దకర్మ)

1-9-75 న సైదులవారి [illegible] లో జరుగును.

ఇట్లు,

కుమారులు : మారం శివరామరావు,

కొడుకు : మారం నాగిరత్నం.

మనుమలు :

విజయవాడ-1, 17—8—75.

మారం శివనాగదుర్గాప్రసాద్,
మారం శివనాగదుర్గాప్రసాదరావు,
మారం శివదుర్గానాగేశ్వరరావు,
మారం దుర్గారావు.

మనుమరాండ్రు :

మారం శివనాగమణి,
మారం [illegible],
మారం [illegible],
మారం దుర్గాపార్వతి,
పాపాయి.

ప్రవేశపెడుతున్నాము!

JAI KISAAN
URAMPHOS
28:28:0
N P K
ఆదర్శమైన రసాయనిక ఎరువు

యూరంఫాస్ 28:28:0 'ఆదర్శమైన రసాయనిక ఎరువు' మీ జవారి డీలరువద్ద దొరుకుతుంది.

● ఇది అన్ని పైరులకు తగిన శక్తివంతమైన కాంప్లెక్స్ రసాయనిక ఎరువు.

● దీనిలో మొక్క పెరుగుదలకు కావలసిన కీలక పోషక పదార్థములు 56 శాతం ఉంది. అంటే 28 శాతం నత్రజని—మొక్క ఏపుగా పెరగటానికి, మరియు 28 శాతం భాస్వరము—పూర్తిగా కరుగు రూపంలో—వేళ్ళ పెరుగుదలకూ, బాగా గింజ కట్టడానికి.

● సమానమగు ఒకే రకమైన గుళికల వలన పోషక పదార్థములను పొలం అంతటా సమంగా వేయుటకు వీలౌతుంది.

● గుర్తుంచుకోండి! కైసాన్ రసాయనిక ఎరువులు, తేలిక పనుపు రంగు వేసిన కైసాన్ గుర్తుగల దుకాణంలో దొరుకును.

యూరంఫాస్ 28:28:0 అధిక దిగుబడికోసం, పుష్కలమైన లాభాల కోసం

సరిసమానమైన పోషణ ఎక్కువగా కావలసినప్పుడు, మేము సిఫార్సు చేసేది: కైసాన్ సంపూర్ణ 19:19:19 లేదా సంపూర్ణ రసాయనిక ఎరువు

జవారి అగ్రోకెమికల్స్ లిమిటెడ్, గోహా.

ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు: బెంగుళూరు, హుబ్లి, కర్నూలు, నాగపూర్, పూనా, సికింద్రాబాదు.

లింటాస్-ZUA. 37A/145 TL (R)